
తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
18 మే 2026
సంపుటి 03
సంచిక 218
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com



## పిల్లలే సంపద!

- జనాభా వృద్ధి కోసం రాష్ట్రంలో కొత్త కార్యక్రమం
- మానవ వనరుల కొరత అధిగమించేందుకు ప్రభుత్వం సమాయత్తం

అమరావతి, మే 17తరంగాలు ప్రతినిధి : 'పిల్లలే మన సంపద.. వారే మన భవిష్యత్' అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త జనాభా నిర్వహణ విధానానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో వేగంగా పడిపోతున్న సంతానోత్పత్తి రేటు.. మున్ముందు తీవ్ర మానవ వనరుల కొరతకు, ఆర్థిక మాంద్యానికి దారితీసే ప్రమాదం ఉందని గుర్తించి.. జనాభా వృద్ధిని ప్రోత్సహించేలా 'పిల్లలే సంపద' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రకటించింది. ఈ ఏడాది మార్చి 5న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ ముసాయిదా ఆధారంగా ఈ సరికొత్త విధానంపై మరింత లోతుగా చర్చించి అందరి అభిప్రాయం తీసుకుని అమలుచేయాలనేది కూటమి సర్కారు ఆలోచన. ఇందులో భాగంగా ఇకపై జనాభా నియంత్రణకు బదులు, జనాభా వృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. ఇద్దరిని మించి.. మూడో బిడ్డకు జన్మనిస్తే రూ.30,000,

➤ మిగతా 2వ పేజిలో..

# భారత సెమీకండక్టర్స్‌కు నెదర్లాండ్స్ దన్ను

- టాటా-డచ్ సంస్థల భాగస్వామ్యంతో గుజరాత్‌లో భారీ కంపెనీ
- డచ్ ప్రధాని రాబ్ జెట్టెన్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు.. 17 ఒప్పందాలు
- నెదర్లాండ్స్ పర్యటన ముగించుకొని స్వీడన్ చేరుకున్న భారత ప్రధాని



ది హేగ్, మే 17తరంగాలు ప్రతినిధి : : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బూమ్‌తో ప్రపంచమంతా సెమీకండక్టర్లు, చిప్‌లకు కొరత ఏర్పడిన నేపథ్యంలో భారత్‌లో సెమీకండక్టర్ల పరిశ్రమ అభివృద్ధికి సహకారం అందించేందుకు నెదర్లాండ్స్ ముందుకొచ్చింది. భారత పారిశ్రామిక దిగ్గజం టాటా గ్రూప్, నెదర్లాండ్స్ కంపెనీ ఏఎస్ఎంఎల్ సంయుక్తంగా గుజరాత్‌లోని ధోలేరాలో భారీ సెమీకండక్టర్ కంపెనీని నెలకొల్పేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. నాలుగు దేశాల పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ.. శనివారం సాయంత్రం (స్థానిక కాలమానం) నెదర్లాండ్స్‌లో ఆ దేశ ప్రధాని ప్రధాని రాబ్ జెట్టెన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇద్దరు ప్రధానుల సమక్షంలో ఈ రెండు కంపెనీల మధ్య ఒప్పందం కుదిరింది. మొత్తంగా రెండు దేశాల మధ్య వివిధ రంగాల్లో 17 ఒప్పందాలు కుదిరాయి. రక్షణ, క్రిటికల్ మినరల్స్, శాస్త్రసాంకేతిక రంగం, ఆరోగ్యం, వ్యవసాయం, నీటి నిర్వహణ, వాతావరణ మార్పులు, ఇంధనం, సముద్ర రవాణా, ప్రజా సంబంధాలు తదితర రంగాల్లో పరస్పరం సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. చర్చల అనంతరం ఇద్దరు ప్రధానులు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ సంక్షేమం దృష్ట్యా హోర్ముజ్ జలసంధిని వెంటనే తెరిచి వాణిజ్య నౌకల రాకపోకలకు మార్గం సుగమం చేయాలని, ఉక్రెయిన్, రష్యాలు వెంటనే యుద్ధాన్ని ఆపేసి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా-ఇరాన్ యుద్ధ వల్ల పశ్చిమాసియాలో ఏర్పడిన కల్లోల పరిస్థితులపై ఆందోళన వ్యక్తంచేశారు. ఐక్యరాజ్యసమితిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కోసం నెదర్లాండ్స్ మద్దతు ప్రకటించింది. 'నెదర్లాండ్స్‌లో నా పర్యటన రెండు దేశాల సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని తెరిచింది. సాధారణ సంబంధాలను అనేక రంగాల్లో వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లింది' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. తన పర్యటనలో భాగంగా నెదర్లాండ్స్‌లోని ప్రధాన కంపెనీల సీఈవోలతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు.

ఈ సమావేశంలో దాదాపు 300మంది సీఈవోలు పాల్గొన్నారని భారత విదేశాంగ శాఖ తెలిపింది. భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని వారిని మోదీ ఆహ్వానించారు. నెదర్లాండ్స్ పర్యటనను ముగించుకొని ప్రధాని మోదీ ఆదివారం స్వీడన్

➤ మిగతా 2వ పేజిలో..

# మూల్యాంకనంలో ఏఐ వాడలేదు

### విమర్శల నేపథ్యంలో సీబీఎస్ఈ బోర్డు వివరణ



న్యూఢిల్లీ, మే 17తరంగాలు ప్రతినిధి : సీబీఎస్ఈ 12వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనంలో కృత్రిమ మేధ(ఏఐ)ను ఉపయోగించలేదని బోర్డు స్పష్టం చేసింది. మూల్యాంకన ప్రక్రియ మొత్తం ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఆన్ స్క్రీన్ మార్కింగ్ (ఓఎస్ఎం) విధానంలో జరిగిందని వెల్లడించింది. ఈ ఏడాది సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల్లో చాలామంది విద్యార్థులకు ఊహించని విధంగా తక్కువ మార్కులు వచ్చాయి. ఆన్ స్క్రీన్ మార్కింగ్ విధానం వల్లే మార్కులు తగ్గాయని, జవాబు పత్రాలు సరిగా దిద్దలేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీబీఎస్ఈ బోర్డు వివరణ ఇచ్చుకుంది. కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ కూడా మూల్యాంకన విధానంపై వస్తున్న ఆరోపణలను తోసిపుచ్చారు. ఓఎస్ఎం విధానంలో తప్పులు జరిగే అవకాశం లేదని, ఇది ప్రపంచవ్యాప్తంగా అనేక అంతర్జాతీయ విద్యా బోర్డులు అనుసరిస్తున్న అత్యుత్తమ విధానమని పేర్కొన్నారు. 'దాదాపు 98 లక్షల జవాబు పత్రాలను ఓఎస్ఎం విధానంలో మూల్యాంకనం చేయగా..13వేల జవాబు పత్రాలకు దిద్దుబాటు, తదుపరి సమీక్ష అవసరమైందని గుర్తించారు. దీంతో వాటిని మాన్యువల్‌గా పరిశీలించారు' అని తెలిపారు. ఐసీఏఐ, ఐబీ, కేంబ్రిడ్జ్ వంటి సంస్థలు

➤ మిగతా 2వ పేజిలో..



## రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారుల ఎంపిక జరగాలి

- ఉద్యమకారుల గుర్తింపు కమిటీ తొలి సమావేశంలో కీలక నిర్ణయాలు
- అర్హుల గుర్తింపుకు 4 కేటగిరీల ప్రతిపాదన

హైదరాబాద్, మే 17 రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ఉద్యమకారుల ఎంపిక జరగాలని, గతంలో జరిగిన అసమానతలు పునరావృతం కాకుండా చూడాలని ఉద్యమకారుల గుర్తింపు కమిటీ పేర్కొంది. ఇటీవల ప్రభుత్వం నియమించిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీ తొలి సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో కమిటీ చైర్మన్ కె. కేశవరావు నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమంలో పాల్గొన్నవారిని గుర్తించడానికి కమిటీ నాలుగు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి మొదటి

➤ మిగతా 2వ పేజిలో..

## హైదరాబాద్ అభివృద్ధికి కేసీఆర్ పాలనే మార్గం: కేటీఆర్

- ఎల్బీనగర్‌లో 'మన బూత్ -- మన బాధ్యత' కార్యక్రమం
- నగర పరిస్థితులపై కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు
- కార్పొరేషన్ ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం



హైదరాబాద్, మే 17 ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డి. సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'మన బూత్ -- మన బాధ్యత' కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. బూత్ స్థాయి కార్యకర్తలు, పార్టీ నాయకులతో సమావేశమైన ఆయన భవిష్యత్ రాజకీయ వ్యూహాలు, హైదరాబాద్ నగర అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్, హైదరాబాద్ నగరం మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం రావాల్సిందేనని వ్యాఖ్యానించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగిందని, ప్రస్తుతం పరిస్థితులు మారిపోయాయని అన్నారు. గత రెండున్నర సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని సంక్షోభ పరిస్థితుల్లోకి నెట్టిందని విమర్శించారు. నగర అభివృద్ధి కార్యక్రమాలు మందగించాయని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం వెనుకబడిందని ఆరోపించారు. ఆరోగ్య రంగానికి సంబంధించిన టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంలో

➤ మిగతా 2వ పేజిలో..

## సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 38కి పెంపు!


### ఆర్డినెన్స్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర



న్యూఢిల్లీ, మే 17 తరంగాలు ప్రతినిధి : సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను 34 నుంచి 38కి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్రం 'సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ ఆర్డినెన్స్, 2026'ను తీసుకొచ్చింది. కోర్టుల్లో పేరుకుపోతున్న

## అమరావతికి మరో ఖ్యాతి!

- దేశంలో తొలి క్వాంటమ్-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్
- క్వాంటమ్ వ్యాలీతో కలసి ఏర్పాటుచేయనున్న సీ-డాట్
- భాగస్వాములకు సీఎం చంద్రబాబు అభినందనలు
- ఆవిష్కరణలకు వేదికగా అమరావతి నిలుస్తుందని ఆకాంక్ష



అమరావతి, మే 17తరంగాలు ప్రతినిధి : కమ్యూనికేషన్స్, సైబర్ స్పేస్ కోసం దేశంలోనే మొట్ట మొదటి క్వాంటమ్-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ అమరావతిలో ఏర్పాటు కానున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. భారత ప్రభుత్వ సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన సీ-డాట్.. అమరావతి క్వాంటమ్ వ్యాలీ భాగస్వామ్యంతో అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఈ టెస్ట్ బెడ్ ఏర్పాటు చేస్తోందని

➤ మిగతా 2వ పేజిలో..

# భారత సెమీకండక్టర్స్‌కు నెదర్లాండ్స్ దన్ను

చేరుకున్నారు. కాగా, డచ్ ప్రధాన రాబ్ జెట్టెన్‌తో కలిసి ప్రఖ్యాత జలాశయం అఫ్‌స్లుట్‌డెక్ డ్యామ్‌ను మోదీ సందర్శించారు. నీటి నిర్వహణలో ఈ డ్యామ్ ప్రపంచంలోనే ఒక అద్భుతంగా పేరుగాంచింది. ఇది 32 కిలోమీటర్ల పొడవైన డ్యామ్ కమ్ కాజ్‌వే. దీనిని 1932లో నిర్మించారు. ఈ డ్యామ్ ఉత్తర సముద్రాన్ని(వాడెన్ సీ), ఇస్సెల్‌మీర్ మంచినీటి సరస్సును వేరు చేస్తుంది. 90 ఏళ్లుగా వరదల నుంచి నెదర్లాండ్స్‌లోని చాలా భూభాగాన్ని ఈ డ్యామ్ కాపాడుతోంది. సముద్రం మధ్యలో ఈ కాజ్‌వేను 300 ఫీట్ల వెడల్పుతో నిర్మించారు.

### మోదీకి స్వీడన్ అత్యున్నత పురస్కారం

నెదర్లాండ్స్ నుంచి స్వీడన్ చేరుకున్న ప్రధాని మోదీకి ఘన స్వాగతం లభించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం స్వీడన్ గగనతలంలోకి ప్రవేశించగానే ఆ దేశానికి చెందిన గ్రిపెన్ యుద్ధ విమానాలు గౌరవ సూచకంగా మోదీ విమానానికి ఎస్కార్ట్‌గా వచ్చాయి. వాటి రక్షణలో మోదీ స్వీడన్‌లోని రెండో అతిపెద్ద నగరం గోతెన్‌బర్గ్‌లో ల్యాండ్ అయ్యారు. ఆయనకు స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టెన్‌సన్ స్వయగా స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు నేతలు ద్వైపాక్షి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మోదీకి క్రిస్టెన్?స.. స్వీడన్ అత్యున్నత పురస్కారమైన 'రాయల్ ఆర్డర్ ఆఫ్ పోలార్ స్టార్'ను ప్రకటించారు. మోదీకి ఇప్పటివరకు లభించిన అంతర్జాతీయ పౌర పురస్కారాల్లో ఇది 31వది. ఆదివారం సాయంత్రం మోదీకి స్వీడన్ ప్రధాని విందు ఇచ్చారు.

## మూల్యాంకనంలో ఏఐ వాడలేదు

కూడా ఓఎస్‌ఎం విధానాన్నే అనుసరిస్తున్నాయని చెప్పారు. కాగా, ఈ ఫలితాలపై అసంతృప్తిగా ఉన్న విద్యార్థులకు అధికారిక వెబ్‌సైట్ ద్వారా స్కాన్ చేసిన కాపీలు, మార్కుల పునఃపరిశీలన చేసుకునేందుకు బోర్డు అవకాశం కల్పించింది. అవసరమైతే రీ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ప్రతి జవాబు పత్రం నకలుకు రూ.100, ప్రతి ప్రశ్నకు రూ.25 ఫీజు చెల్లించాలని పేర్కొంది. సమీక్ష తర్వాత మార్కులు పెరిగితే ఈ ఫీజు తిరిగి చెల్లిస్తారని పేర్కొంది.

## రేపటి నుంచి ఎండ మంటలే!

- తెలుగు రాష్ట్రాల్లో వడగాడ్పులు
- 23 వరకు గాడ్పుల హోరు
- 45-47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యే చాన్స్
- ఇది ఎల్‌నినో సంవత్సరం
- అందరూ జాగ్రత్తలు తీసుకోవాలి

అమరావతి, విశాఖపట్నం, మే 17: రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎండలు మండిపోనున్నాయి. వాయువ్య దిశ నుంచి వీచే వేడి గాలుల ప్రభావంతో ఈ నెల 19 నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వడగాడ్పుల తీవ్రత పెరగనున్నది. ఈ నెల 19 నాటికి మయన్మార్ తీరానికి ఆనుకుని బంగాళాఖాతంలో అల్పపీడనం రానున్నది. ఇది బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. దీంతో వాయువ్య భారతం నుంచి వేడిగాలులు మధ్య, దక్షిణ భారతం మీదుగా బంగాళాఖాతంలోని అల్పపీడనం దిశగా వీయనున్నాయి. ఈ ప్రభావంతో ఏపీలో ఈ నెల 19న 84 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు, 245 మండలాల్లో వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ నెల 20 నుంచి 23 వరకు ఏపీ, తెలంగాణలో వడగాడ్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అసోసియేట్ ఆచార్యుడు జీసీహెచ్ సత్యనారాయణ పేర్కొన్నారు.

బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం వైపుగా వాయువ్య భారతం నుంచి వేడిగాలులు వీస్తాయని దీంతో ఏపీ, తెలంగాణలో అనేక ప్రాంతాల్లో వేడి తీవ్రత పెరుగుతుందని, పలుచోట్ల పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు, అంతకంటే ఎక్కువగా నమోదవుతాయని, ఒకట్రెండుచోట్ల 47 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ మీడియం రేంజ్ ఫోర్‌కాస్ట్ బులెటిన్‌లో అంచనా వేసిందన్నారు. గాడ్పుల తీవ్రత 25వ తేదీ వరకు కొనసాగే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో 20 నుంచి 23 వరకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దన్నారు. ఈ ఏడాది ఎల్‌నినో కారణంగా గాడ్పుల ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు.2015 ఎల్‌నినో సంవత్సరంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా 2,300 మంది వడదెబ్బకు గురై మృత్యువాడ పడ్డారన్నారు. ఈ ఏడాది కూడా ఎల్‌నినో సంవత్సరం కావడంతో వడగాడ్పుల ప్రభావం నుంచి ఉపశమనం పొందేలా ప్రజలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## హైదరాబాద్ అభివృద్ధికి కేసీఆర్ పాలనే మార్గం: కేటీఆర్



జాప్యం జరుగుతోందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై త్వరలోనే భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే కృషి చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని, ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కార్యకర్తలే కీలకమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని, నగర సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారుల ఎంపిక జరగాలి

➤ మొదటి పేజీ తరువాయి

ప్రాధాన్యంగా, గాయపడిన వారిని రెండో కేటగిరీలో.. జైలుకు వెళ్లిన వారు, కేసు లు ఎదుర్కొన్నవారిని మూడో కేటగిరీలో తీసుకోవాలని సూచించింది. క్షేత్రస్థాయిలో పాల్గొన్న వారికి నాలుగో కేటగిరి ఇవ్వాలని ప్రతిపాదించింది. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, 1969 ఉద్యమకారులు, ఉద్యోగ సంఘాలు, కళాకారుల జేఏసీ, న్యాయవాదుల నుంచి అభిప్రాయాలు, సూచనలు సేకరించిన అనంతరం.. కమిటీ ప్రతిపాదనలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించనున్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు జడ్జిల సంఖ్య 38కి పెంపు!

కేసుల భారాన్ని తగ్గించి, సామాన్యులకు సత్వర న్యాయం అందించే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. 1956 చట్టాన్ని సవరిస్తూ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్రపతి ఆమోదం తెలిపిన విషయాన్ని కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. సుప్రీంకోర్టులో అదనంగా నాలుగు న్యాయమూర్తుల పోస్టులను పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన కొద్ది రోజులకే ఈ ఆర్డినెన్స్ వెలువడడం గమనార్హం.

## పిల్లలే సంపద!

నాలుగో బిడ్డకు రూ.40,000 చొప్పున ప్రోత్సాహకాలు అందించాలని యోచిస్తోంది. ప్రస్తుతం కుటుంబ నియంత్రణ విధానాలు అవలంబించిన చైనా, జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ, జర్మనీ వంటి దేశాలు నేడు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాయి. జనాభా తగ్గడం వల్ల భవిష్యత్‌లో మానవవనరుల కొరత ఎదురయ్యే ప్రమాదం ఉన్నందున ఈ కొత్త కార్యక్రమం చేపడుతున్నట్లు ప్రభుత్వం అంటోంది. ఆర్థిక ప్రగతి కోసం జనాభా వృద్ధి తప్పనిసరని అభిప్రాయపడుతోంది.

## కేరళంకు సీఎం రేవంత్

### నేడు ఆ రాష్ట్ర సీఎం ప్రమాణ స్వీకారంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

హైదరాబాద్, మే 17 ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేరళం పర్యటనకు వెళ్లారు. సోమవారం ఆ రాష్ట్ర సీఎంగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో ఆ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారమే బయలుదేరి వెళ్లారు. ఇటు.. రాష్ట్రంలో మే 21 నుంచి జూన్ 1 వరకు జరిగే సరస్వతీ అంత్యపుష్కరాలకు హాజరుకావాలని, మే 23న యాదగిరిగుట్టలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి వేద పాఠశాలతో పాటు దేవస్థానానికి సంబంధించిన ఇతర పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు రావాలని కోరుతూ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ.. రేవంత్‌రెడ్డికి ఆహ్వానపత్రికలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీలు వేం నరేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.

## తుఫాన్ ముందు ప్రశాంతత!

### అల్లకల్లోలపు సముద్రంలో ఇరాన్ నౌకలు ఊగిపోతున్నట్టుగా ట్రంప్ ఏఐ చిత్రం

### ఇరాన్‌పై మళ్లీ దాడులకు ట్రంప్ సిద్ధమవుతున్నారనే విశ్లేషణలు




వాషింగ్టన్, మే 17: హోర్ముజ్ జలసంధిని తెరిచే వ్యవహారం ఎటూ తేలకపోతుండటంతో ఇరాన్‌పై మళ్లీ దాడులకు ట్రంప్ సిద్ధమవుతున్నారా? ఆయన ఆదివారం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేసిన చిత్రం ఈ వాదనకు బలాన్నిస్తోంది. అల్లకల్లోలంగా ఉన్న సముద్రంలో ఇరాన్ నౌకలు ఊగిపోతున్నట్టుగా ఉన్న ఒక కృత్రిమ మేధ(ఏఐ) చిత్రాన్ని ట్రంప్ పోస్టు చేశారు. అందులో 'అమెరికాను మళ్లీ గొప్పగా చేద్దాం (మగా)' నినాదం ఉన్న ఎరుపు రంగు టోపీని పెట్టుకుని, యుద్ధనౌకలో నిలబడి ముందుకు సాగుదామంటూ సంకేతమిస్తున్నట్టుగా ట్రంప్, ఆయన వెనకాల అమెరికా నేవీ అడ్మిరల్ నిలబడి ఉన్నారు. ఈ చిత్రానికి 'ఇది తుఫానుకు ముందు ప్రశాంతత' అని క్యాప్షన్ పెట్టడం గమనార్హం. ఆ తర్వాత "సమయం దగ్గరపడుతోంది. అది చాలా విలువైనది. ఇరాన్ వెంటనే స్పందించి, నిర్ణయం తీసుకుంటే మంచిది. లేకపోతే వారివద్ద ఇకపై ఏమీ మిగలదు" అని హెచ్చరిస్తూ ట్రంప్ మరో పోస్టు పెట్టారు.

### తుపాకులను ఎలా వాడాలంటే..


కలష్నికోవ్, ఇతర మెషీన్‌గన్‌లు, తుపాకులను ఎలా వాడాలనే దానిపై ఇరాన్ ప్రభుత్వ టీవీ వరుసగా కార్యక్రమాలు ప్రసారం చేస్తోంది. ఇరాన్ మిలిటరీకి చెందిన అధికారులు తుపాకుల వాడకంపై శిక్షణ ఇస్తున్న తరహాలో వివరాలు వెల్లడిస్తున్నారు. న్యూస్ యాంకర్లు ఆయుధాలు పట్టుకుని కనిపిస్తున్నారు. అమెరికా మళ్లీ దాడులకు దిగవచ్చని, యుద్ధం కొనసాగవచ్చని ప్రజలను సిద్ధం చేసేందుకే ఈ ప్రసారాలు చేస్తున్నట్టు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా, యూఏఈలోని అల్‌ధాఫ్రా ప్రాంతంలో బరకా అణు విద్యుత్ కేంద్రంపై ఆదివారం డ్రోన్ దాడి జరిగింది. రియాక్టర్లకు నష్టం జరగలేదని, రేడియోధార్మికత ఏదీ వెలువడటం లేదని యూఏఈ అధికారులు ప్రకటించారు. యూఏఈలో ఉన్న ఏకైక అణు ప్లాంట్ అయిన బరకా.. ఆ దేశంలో విద్యుత్ అవసరాల్లో 25శాతం తీరుస్తోంది.

### దౌత్యం కోసం పాక్ ప్రయత్నాలు..

ఇరాన్, అమెరికా మధ్య శాంతి ఒప్పందం దిశగా పాకిస్థాన్ తన దౌత్యప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉంది. ఇటీవలే అమెరికా, ఇరాన్ మధ్య పరస్పరం ప్రతిపాదనలను, డిమాండ్లను చేరవేసింది. పాకిస్థాన్ మంత్రి మోహ్సిన్ నఖ్వీ ప్రస్తుతం ఇరాన్‌లో చర్చలు జరుపుతున్నారు. ఆదివారం ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, విదేశాంగ మంత్రి అరాగ్చీలతో, పార్లమెంటు స్పీకర్ ఘలీబ్‌ఫతో వేర్వేరుగా భేటీ అయ్యారు. కాగా, అమెరికా తాజాగా పలు ఐదు ప్రతిపాదనలు పంపిందని, కానీ అవేమీ ఆమోదయోగ్యంగా లేవని ఇరాన్ మీడియా పేర్కొంది.

## ఆర్థికవృద్ధి చోదకశక్తిగా టెలికం

- ప్రపంచ జీడీపీలో 6.4 శాతం వాటా
- భారత జీడీపీలో టెలికం రంగం వాటా 12-14 శాతం




హైదరాబాద్, మే 17 డిజిటల్ విప్లవం వేగంగా విస్తరిస్తున్న ఈ కాలంలో మొబైల్ నెట్‌వర్క్‌లు దేశాల ఆర్థిక వ్యవస్థలకు జీవనాడిగా మారుతున్నాయి. ఒకప్పుడు కాల్స్, సందేశాలకే పరిమితమైన మొబైల్ రంగం ఇప్పుడు సమగ్ర అభివృద్ధికి ఆధారస్తంభంగా నిలుస్తోంది. కృత్రిమ మేధ, క్లౌడ్ కంప్యూటింగ్, ఐవోటీ వంటి ఆధునిక సాంకేతికతల విస్తరణతో మొబైల్ డేటా వినియోగం గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో బలమైన, స్థిరమైన కనెక్టివిటీ అవసరం ఏర్పడింది. భవిష్యత్తు డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు నెట్‌వర్క్ బలోపేతమే పునాది అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రముఖ మొబైల్ నెట్‌వర్కింగ్ సంస్థ జీఎస్ఎంఏ నివేదిక 'ది మొబైల్ ఎకానమీ-2026' ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 2జీ, 3జీ వంటి పాత నెట్‌వర్క్‌లు కనుమరుగవుతుండగా, వేగవంతమైన 5జీ సేవలు పెరుగుతున్నాయి. 2030 నాటికి 2జీ, 3జీ నెట్‌వర్క్‌లు 1 నుంచి 5 శాతానికే పరిమితమవుతాయని నివేదిక అంచనా వేసింది. ఇదే సమయంలో 5జీ విస్తరణ ప్రపంచాన్ని కొత్త దిశగా తీసుకెళ్తోంది. 2030 నాటికి మొత్తం మొబైల్ కనెక్షన్లలో సుమారు 57శాతం 5జీ ఆధారితంగా ఉండే అవకాశం ఉంది. 2025 నుంచి 2030 మధ్య కాలంలో ఈ రంగంలోకి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. ఈ పెట్టుబడుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కనెక్టివిటీ పెరిగి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్థికవేత్తలు అంటున్నారు. అయితే, కవరేజీ పెరుగుతున్నప్పటికీ వినియోగంలో ఇంకా గ్యాప్ ఉంది. అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 830 కోట్ల జనాభా ఉండగా.. 600 కోట్ల మంది ఇంటర్‌నెట్‌ను వాడుతున్నారు.

### 2030 నాటికి రూ.1,085 లక్షల కోట్లు..

టెలికం, మొబైల్ టెక్నాలజీలు 2025లో ప్రపంచ జీడీపీకి 6.4్న వాటాతో సుమారు 7.6 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక విలువను జోడించాయి. 2030 నాటికి దీనిప్రభావం మరింతపెరిగి ప్రపంచ జీడీపీకి 8.4శాతం వాటాతో రూ.1,085 లక్షల కోట్లు (11.3 ట్రిలియన్ డాలర్లు) ఆర్థిక విలువను జోడించే అవకాశం ఉంది. భారత టెలికం రంగం ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా మారింది. టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ప్రకారం దేశంలో మొబైల్ కనెక్షన్లు 125 కోట్ల మార్కును దాటాయి. టెలికం, మొబైల్ రంగాలకు దేశ జీడీపీలో 12-14శాతం వాటా ఉందని 'మనీకంట్రోల్' తెలిపింది. తెలంగాణలో కూడా టెలికం, మొబైల్ రంగం వేగంగా వృద్ధి చెందుతోంది. టీ-ఫైబర్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు హైస్పీడ్ ఇంటర్నెట్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఐటీ కారిడార్లు, స్టార్టప్ కల్చర్, క్లౌడ్ టెక్నాలజీ విస్తరణతో తెలంగాణ డిజిటల్ రాష్ట్రంగా గుర్తింపు పొందుతోంది.

## అమరావతికి మరో ఖ్యాతి!

వెల్లడించారు. అమరావతిలో ఏర్పాటు చేయనుండటంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇందుకోసం పని చేస్తున్న వారికి అభినందనలు తెలిపారు. క్వాంటమ్ కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఫొటోనిక్, ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీస్, సురక్షిత నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు, నెక్స్ట్-జనరేషన్ సైబర్ రక్షణ పరిష్కారాల పరిశోధన, పరీక్షలకు ఈ టెస్ట్ బెడ్ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఈ తరహాలో టెస్ట్ బెడ్‌ల ఏర్పాటుతో మేక్ ఇన్ ఇండియా సాంకేతికతలు, సురక్షితమైన డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో అమరావతికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కుతుందన్నారు. ఫ్రంటియర్ టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, డీప్-టెక్ ఆవిష్కరణలకు అమరావతి ప్రముఖ కార్యస్థానంగా ఆవిర్భవిస్తుందని తెలిపారు. ప్రపంచ భవిష్యత్తును మార్చే సాంకేతికతలను రూపొందించడంలో ఏపీ విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, యువ ఆవిష్కర్తలు భాగస్వాములు కావడానికి ఇది సరికొత్త అవకాశాలను కల్పిస్తుందన్నారు. నెక్స్ట్ జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్లకు అమరావతి కేంద్ర బిందువు కానుందని వెల్లడించారు. ప్రపంచ టెలీకమ్యూనికేషన్-ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు.

'నేడు ప్రపంచ టెలీకమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం. సురక్షితమైన సమాచార మార్పిడి, విశ్వసనీయమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, సైబర్ రెసిలియన్స్ అనేవి దేశాల భవిష్యత్తుకు ఎంత కీలకమో ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. టెలీకమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్, క్వాంటమ్, ఐటీ రంగాల్లో అమరావతి కేంద్రంగా అభివృద్ధి జరుగుతోంది. ఏప్రిల్ 14న క్వాంటమ్ కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ ప్రారంభోత్సవం తర్వాత ఆయా రంగాల్లో కీలక అడుగులు పడుతున్నాయి' అని పేర్కొన్నారు.

THARANGALU DAILY NEWS
సోమవారం, 18 మే , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

• వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, మే 17,తరంగాలు** : జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (నేడు)జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతి విపత్తుల సమయంలో వివిధ శాఖలు సమన్వయంతో చేపట్టే సహాయక చర్యలు, రెస్క్యూ బృందాల పనితీరు విధానాన్ని తెలియజేప్పే మాక్ ఎక్సర్సైజ్ (డ్రిల్ )ను ఖిలా వరంగల్ లోని గుండు చెరువు వద్ద నిర్వహించనున్న మాక్ ఎక్ససైజ్ సోమవారం నిర్వహిస్తున్న కారణంగా ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ప్రజావాణి రద్దు విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కోరారు.వచ్చే సోమవారం యధావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ పంచాయతీ ల పరిదిలో గల సులబ్ కాంప్లెక్స్ మరమ్మత్తులు చెపట్టాలి -సిపిఐ



**ఇల్లందు ప్రతినిధి మే 17, ( తరంగాలు)** : సిపిఐ ఇల్లందు మండల సమితి ఆద్వర్యంలో ఆదివారం స్థానిక విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ పంచాయతీ పరిదిలో పర్యటించారు ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మాట్లాడుతూ, రెండు పంచాయతీ లకు అనుసంధానంగా ప్రజలు కాలకృత్యాలు తీర్చుకొనేందుకు విలుగా సింగరేణి సౌజన్యంతొ గత 30 సంవత్సరాల క్రితం సులబ్ కాంప్లెక్స్ నిర్మించారు. కాలక్రమంలో కాంప్లెక్స్ సంబంధించిన తలుపులు దొంగలించారు, అప్పటి నుండి అలాగే వాడుతున్నారని వారు అన్నారు. రెండు పంచాయతీ లకు సంబంధించిన అధికారులు కూడా పట్టించుకోకుండా ఉన్నారు.సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి సులబ్ కాంప్లెక్స్ మరమత్తులు చేపట్టాలని, నూతన తలుపులను అమర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ షెక్ ఖాసిం తదితరులు ఉన్నారు.

## ఇన్చార్జ్ సర్పంచ్ రాకేష్ కు పద్మశాలి సంఘం సన్మానం



**జఫర్గడ్ ప్రతినిధి, మే 17,(తరంగాలు):** పద్మశాలి సంఘం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సంఘ సభ్యులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్గా ప్రస్తుతం ఇన్చార్జ్ సర్పంచ్గా బాధ్యతలు స్వీకరించిన మండల రాకేష్ ని పద్మశాలి సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మండల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్ ,సంఘ సభ్యులందరూ పాల్గొన్నారు.

## కల్వల మోడల్ కాలేజ్అడ్మిషన్స్కు దరఖాస్తులు ఆహ్వానం

• ప్రిన్సిపాల్ పరిమి నవీన్



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,మే. 17, తరంగాలు:కేసముద్రం మండల కేంద్రంలోని కల్వల్ల ఆదర్శ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఈనెల 25 లోక దరఖాస్తు చేసుకోవాలని, ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ధరకాస్తుల ప్రక్రియ ఈనెల 13 నుంచి కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను మే 27న ప్రకటించి,28 నుంచి 30 వరకు ధృవపత్రాల పరిశీలనతో పాటు ప్రవేశ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు.కళాశాలలో ఎంపీసీ,బైపిసిసిఇసి,ఏసి ఈ, కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఏసిఈ గ్రూపులో అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులు బోధించబడతాయని పేర్కొన్నారు. పదో తరగతిలో సాధించిన మెరిట్ ఆధారంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు.కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. బాలికల కోసం 100 మంది విద్యార్థినులకు ఉచిత హాస్టల్ సదుపాయం కల్పించబడినందున జిల్లాలో ఏ ప్రాంతానికి చెందిన విద్యార్థులైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మెరిట్ ప్రకారం ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ పరిమి నవీన్ ,కోరారు.

## మాక్ ఎక్సర్సైజ్ స్థలాన్ని సందర్శించిన

# జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

• మాక్ ఎక్సర్సైజ్ స్థలాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు.



**వరంగల్ ప్రతినిధి, మే 17,తరంగాలు** : వరంగల్ లోని ఏకశిలా పార్కు సమీపంలోని గుండు చెరువు వద్ద మాక్ ఎక్సర్సైజ్ స్థలాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి పలు సూచనలు చేశారు. సోమవారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు వరంగల్ జిల్లాలో ప్రకృతి విపత్తులు మరియు వరదలపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించబడుతుంది. నిర్వహించనున్న ప్రకృతి విపత్తు మరియు వరదలపై మోగ్రిల్ ఏర్పాట్లను కలెక్టర్ ఆదివారం సందర్శించారు.

అడెల్లి బుచ్చయ్య స్కూల్ లో పునరా వాస కేంద్రం మరియు హెల్త్ క్యాప్ ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. మాడ్రిల్ సందర్భంగా స్టేజి ఏరియా ఇన్సిడెన్స్ రెస్పాన్స్ సెంటర్ రిలీఫ్ క్యాంప్ ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వరదల సమయంలో



ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం అత్యవసర సహాయక చర్యలు వైద్య సేవలు తాగునీరు మరియు ఆహార సరఫరా వంటి అంశాల్లో అన్ని శాఖల సమన్వంతో పనిచేయాలని సూచించారు.మాక్ డ్రిల్ నిర్వహణలో పాల్గొనే రెవెన్యూ పోలీస్ ఫైర్ వైద్య విద్యుత్ ఆర్ అండ్ బి మున్సిపల్ మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రకృతి విపత్తుల సమయంలో వేగవంతమైన స్పందన ప్రజల రక్షణ మరియు శాఖల మధ్య సమన్వయన్ని పెంపొందించేందుకు ఈ మాగ్రిల్ ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి,డిఆర్ఓ విజయలక్ష్మి,ఆర్డీవో సుమ, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్ శ్రీకాంత్ , సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## దేశవ్యాప్తంగా 20న ఒకరోజు

# మెడికల్ షాపులు బంద్



• బీపీ ,షుగర్, గుండె, కిడ్నీ సమస్యలు ఉన్నవారు ముందుగానే మందులు తీసుకోగలరు

ఆన్లైన్ మందుల విక్రయాలను నిలిపివేయాలి

ఇల్లందు ప్రతినిధి మే 17, ( తరంగాలు ): కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్ రద్దు చేయాలి, నకిలీ ప్రమాదకరమైన మందులను అరికట్టాలని కోరుతూ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల 20న ఇల్లందులో మెడికల్ షాపులు బంద్ పాటిస్తున్నాయని వాసవి కన్య పరమేశ్వరి సత్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మెడికల్ అసోసియేషన్ బాధ్యతలు తెలియజేశారు. ఆన్లైన్ మందుల వ్యాపారం వలన భారతదేశంలోని 12 లక్షల 40 వేల మందుల షాపులు తెలంగాణలో 45వేల మందుల షాపుల భవిష్యత్తు కు ప్రమాదం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే అనేక వేలమంది చిన్న కెమిస్టు తమ వ్యాపారాలను మూసివేస్తున్నారని తెలిపారు. ఆన్లైన్ ఫార్మసీ వలన మందులు అమ్మకాలపై నియంత్రణ ఉండదని, నకిలీ మత్తు కలిగించే మందులు ప్రిస్క్రిప్షన్ లేకుండా విచ్చలవిడిగా నార్కోటింగ్ మందులు దొరికే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ ఫార్మసీ వలన మందులు అమ్మకాలపై నియంత్రణ ఉండదని అన్నారు. యువతకు ఆన్లైన్ ద్వారా తేలికగా మత్తుమందులు దొరకడం వలన వారి భవిష్యత్తుకు ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ మందులు అమ్మకాలపై నియంత్రణ లేకపోవడం విచారకరంగా ఉందని అన్నారు. ఆన్లైన్ ఫార్మసీల ద్వారా మందులు విక్రయాలను ఆపివేయాలని, మందులు తయారీ కంపెనీలు కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న అధిక డిస్కౌంట్ విధానాల వల్ల దేశవ్యాప్తంగా 12 లక్షల 40 వేల మందుల షాపు మనకొడకు ప్రమాదకరంగా ఉందన్నారు. ఈ ఫార్మసీల వల్ల ప్రజా ఆరోగ్యానికి ముప్పు ఉంటుందని అన్నారు. భౌతిక ధ్రువీకరణ లేకుండా మందుల విక్రయం జరగడం వల్ల ఒకే ప్రిస్క్రిప్షన్ను పలుమార్లు ఉపయోగించే అవకాశం పెరుగుతుందని వివరించారు.. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు భారీ డిస్కౌంట్లు ద్వారా మార్కెట్లో సమ్మతిలియతలను దెబ్బతీస్తున్నాయని, అవసరమైన ఔషధాలపై ప్రభుత్వమే లాభసాటి మార్జిన్లు నిర్ణయించినప్పటికీ భారీ డిస్కౌంట్లు తగ్గింపులు ఇవ్వడం వలన చిన్న కెమిస్టుకు అన్యాయం జరుగుతుందన్నారు.. దీంతో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఉన్న చిన్న మెడికల్ షాపుల ప్రమాదంలో పడుతుందని, ఇప్పటికే పడిందని వివరించారు. చివరికి ప్రజలకు అందుబాటులో ఉండే ఔషధ సరఫరా వ్యవస్థని దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.. కోవిడ్ .19 సమయంలో 2020 మార్చి 26న జారీ చేసిన తాత్కాలిక నోటిఫికేషన్ను ఇప్పటికీ కొనసాగించడం విచారమని దాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.. ఈ నిబంధనలతో డ్రగ్ రూల్ లోని కఠిన నిబంధనలు బలహీనపడుతున్నాయని , నియంత్రణ నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయని పేర్కొన్నారు. తక్షణమే ఆన్లైన్ ఫార్మసీలు , కార్పొరేట్ సంస్థల అనైతిక డిస్కౌంట్ లను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మెడికల్ షాపులో ఒక్కరోజు బందుకు ఇల్లందు ప్రజానీకం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బీపీ ,షుగర్ గుండె జబ్బులు , కిడ్నీ వ్యాధి ఉన్నవారు మందులు ముందుగానే తీసుకొని ఉంచుకోవాలని కోరారు.. ఈ విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటేశ్వర్లు, కోశాధికారి జహీర్ అహ్మద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఇల్లందు యూనిట్ నుండి ప్రాతినిధ్య వహిస్తున్న జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ తేలు కుంట్ల రజనీకాంత్, జిల్లా జాయింట్ సెక్రెటరీ కొత్తూరు రామారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ అంబోజు సాలయ్య, స్థానిక అసోసియేషన్ ఉపాధ్యక్షులు మౌర్య రామ్ కుమార్, సహాయ కార్యదర్శి (జాయింట్ సెక్రెటరీ) ధారావత్ వీరన్న పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న యువత: రాము కుటుంబానికి 5.64 లక్షల ఆర్థిక సాయం

- కలువల గ్రామంలో వెల్లివిరిసిన మానవత్వం.. బాధిత కుటుంబానికి అండగా యువకులు!



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మే.17, తరంగాలు:** కేసముద్రం మండలం కలువల లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కందిపాటి రాము కుటుంబానికి గ్రామానికి చెందిన యువకులు భారీ ఆర్థిక సహాయాన్ని అందించారు. హైదరాబాద్ ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ సిబ్బంది రూ. 2. 5లక్షలతో పాటు గ్రామానికి చెందిన బొగ్గుల రాజేష్ అతని మిత్ర బృందం కలిసి మొత్తం రూ. 5. 64లక్షలను సేకరించి ఆదివారం రాము కుటుంబానికి మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, బొగ్గుల నాగయ్య, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు మోడెం రవీందర్ గౌడ్, మూరగుండ్ల యాదగిరి, ఉపసర్పంచ్ పెదగాని రవి, పెరుమాళ్ల ఎల్ల గౌడ్ పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు సన్మానం



**జఫర్గడ్ ప్రతినిధి మే 17 తరంగాలుద** మండలంలోని తిడుగు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో (2025-26) ఎస్ఎస్సి పరీక్షలలో 100%ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం, ప్రధానోపాధ్యాయులు డి .సదానందం, గ్రామ సర్పంచ్ గోపు సోమయ్య , ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, ఎ ఎపీసీ ఛైర్పర్సన్, గ్రామ ప్రముఖులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.గత 14 సంవత్సరాల నుండి 100% ఉత్తీర్ణత సాధించడం లో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించినందులకు గాను వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేస్తూ విద్యార్థులకు ఆశీస్సులు, సర్పంచ్,అతిధులు తెలియజేసినారు.

## బాలల సమస్యలపై 1098 కు ఫోన్ చేయాలి

**తొర్రూరు, మే 17 తరంగాలు**



దేశంలో కానీ రాష్ట్రంలో కానీ బాలలకు సంబంధించిన సమస్య ఏదైనా సమస్య ఉంటే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఎక్కడి నుంచైనా ఎవ్వరైనా ఫోన్ చేసినా తక్షణమే పరిష్కారం లభిస్తుందని చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొనికెన కుమారస్వామి సూచించారు.మే 17 "అంతర్జాతీయ చైల్డ్ హెల్ప్ లైన్ దినోత్సవం" సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో దొనికెన మాట్లాడుతూ ఉచితంగా సేవలందించే 1098 ఫోన్ నెంబర్ బాలలకు రక్షణ కవచంగా 24 గంటలు 7 రోజులు ప్రతి క్షణం నిరంతరం పని చేస్తుందని, బాల బాలికలు ఎదుర్కొనే ఎలాంటి సమస్యకైనా తక్షణమే స్పందించి, సరియైన పరిష్కారాన్ని వెంటనే చూపెడుతుందని దొనికెన వివరించారు.బాలలహక్కులు పరిరక్షణవిషయంలోసహాయం మరియు ఫిర్యాదులు చేయడానికి 1098 నెంబరుతో పాటుగా పోలీసులకు 100 కు గానీ, ఉమెన్ హెల్ప్ లైన్ 181 కు గానీ, ఎమర్జెన్సీ 112 కు గానీ ఉచితంగా ఫోన్ చేయవచ్చని, అలాగే మాదక ద్రవ్యాల వినియోగం పై తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో 8712671111 టోల్ ఫ్రీ నెంబర్ కు కూడా ఫోన్ చేయవచ్చని దొనికెన తెలిపారు.భారత రాజ్యాంగం బాలల కోసం ఎన్నో హక్కులు కల్పించిందని, 1986 సవరణ 2016, 2017 ప్రకారం బాలలను సాధారణ మరియు ప్రమాదకరమైన పనులలో నియమించడం చట్టరీత్యా నేరమని, 2006 ప్రకారం 18 సం.ల లోపు బాలికలకు, 21 సం.ల లోపు బాలురకు వివాహం చేయడం నేరమని ఆయన తెలిపారు. భారత శిక్షా స్మృతి 370 ప్రకారం బాలల అక్రమ రవాణా, పోక్సో యాక్ట్ 2005 ప్రకారం 18 సం.లు నిండని బాలలపై లైంగిక దాడులు వేధింపులు తదితర చర్యలకు పాల్పడితే నిందితులపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి 7 సం.ల నుండి జీవిత ఖైదు వరకు అలాగే భారీ జరిమానా కూడా విధించే కఠిన శిక్షలు కూడా పడే అవకాశం ఉంటుందని కుమారస్వామి అన్నారు.

సమస్యను గుర్తించిన వెంటనే సంబంధిత ఉచిత ఫోన్ నెంబర్లను నోట్ చేసుకొని వాటిని ఉపయోగించాలని ప్రజలకు కుమారస్వామి విజ్ఞప్తి చేశారు.దొనికెన కుమారస్వామి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం,తెలంగాణ.9441634761..

## పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు

# సాధించిన విద్యార్థులకు సన్మానం



**జఫర్గడ్ ప్రతినిధి, మే 17,(తరంగాలు):** సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలల్లోనే జరుగుతుందని హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ కడుదూరి మమత సోమిరెడ్డి అన్నారు.మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిమ్మత్ నగర్ లో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా ఆదివారం రోజున ముగింపు సమావేశం జరిగింది.సమావేశానికి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్పంచ్ మమత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నదన్నారు.ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులచే బోధన విద్యార్థుల మానసిక స్థాయికి తగిన విధంగా ఉంటుందన్నారు.పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ ఈ ఏడాది పాఠశాలలో టెన్త్ లో 100శాతం సాధించామని గత ఏడాది బాసర ట్రిపుల్ ఐటీలో సీట్ సాధించామని అన్నారు. అలాగే ఇన్స్పైర్ లో ముగ్గురు విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు.. ఈ సందర్భంగా పదో తరగతి ఫలితాలతో కూడిన బడిబాట కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది పాఠశాల మొదటి టాపర్ ఇంతల విక్రమ్ (520/600) ను,రెండో టాపర్ అనుముల అక్షిత(515/600)లను పాఠశాల పక్షాన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సర్పంచ్ కడుదూరి మమత, సోమిరెడ్డి,ఉప సర్పంచ్ ఇంతల రాజు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు రాపర్తి రమ, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యారా నీలమ్మ సోమిరెడ్డిఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు రాపర్తి రమ, ఉప సర్పంచ్ ఇంతల రాజు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు యారా నీలమ్మ సోమిరెడ్డి,ఉపాధ్యాయులు పసునూరి కవిత, కడారి వసంత, వెంగల జితేందర్, దామెర ఉపేందర్, పొరిక మంజుల,భూక్యా వంశీకృష్ణ, ఆఫీస్ సుబార్డినెట్ ప్రశాంత, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో

# ఉపాధ్యాయులు, తల్లిదండ్రులదే కీలకపాత్ర

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్ రావు.
- మాదకద్రవ్యాలు డ్రగ్స్ చెడు వ్యసనాల బారిన పడకుండా గమనిస్తూ ఉండాలి.
- ఇంటర్మీడియట్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు తన సొంత డబ్బులతో ఆర్థిక సహాయం ప్రోత్సాహకం అందజేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.
- ప్రతి వ్యక్తి జీవితంలో కేవలం విద్య మాత్రమే భవిష్యత్తు ప్రణాళికలకు మార్గదర్శకంగా నిలుస్తుంది
- జిల్లా కలెక్టర్..



మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే. 17, తరంగాలు:జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలు, విద్యా విజయోత్సవం కార్యక్రమం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎ.సత్యనారాయణమూర్తి, అధ్యక్షతన నిర్వహించిన విద్యా విజయోత్సవ సభలో ఎమ్మెల్సీ, కలెక్టర్,ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు, పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల అకడమిక్ పురోగతిలో ఉపాధ్యాయుల కృషి అభినందనీయం అన్నారు. విద్యా వారోత్సవాలు విద్యార్థుల్లో పోటీ భావన పెంచడమే కాకుండా, ప్రతిభావంతులైన పిల్లలను వెలిగించే వేదికగా నిలిచాయి అని

ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు తమ ప్రతిభతో జిల్లా గర్వించేలాగా నిలుస్తున్నారని అన్నారు.

జిల్లాలో విద్యా ప్రమాణాలను మరింత ఉన్నతంగా చేరేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రతి విద్యార్థి నాణ్యమైన విద్యను పొందేలా జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు కలెక్టర్ తన సొంత డబ్బులతో నగదు ప్రోత్సాహకం అందజేసి అభినందించి ప్రతి విద్యార్థిని విద్యార్థి జీవితంలో కేవలం విద్య మాత్రమే తమ తమ జీవితాలను ఉన్నత స్థానాల వైపు మారుస్తుందని ప్రతి ఒక్కరూ విద్యను స్వీకరించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఉన్నత విలువలతో కూడిన విద్యను ప్రతి ఒక్కరికి అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులపై ఉందని ఆమె కోరారు,ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మాట్లాడుతూ పేద బిడ్డలు చదు వుకుంటున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని,ఉపాధ్యాయులుకూడా అంకిత భావంతో పనిచేయాలనికోరారు.విద్యార్థులు చిన్నప్పటినుండే కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అదేవిధంగా విద్యా వైద్యం లాంటి సేవ రంగాల అభివృద్ధి కి మేము రాజకీయాలకి అతీతంగా కృషి చేస్తామని,డ్రగ్స్ గంజాయి లాంటి వాటికి విద్యార్థులు అలవాటు కాకుండా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు.ఈ ఏడాది విద్యా వారోత్సవాలు విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలు, ప్రతిభ, క్రీడా సామర్థ్యాలను వెలికితీయడంలో కీలకపాత్ర పోషించాయని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాలలో విద్యార్థులు చురుకైన పాల్గొనడం అభినందనీయం అని కొనియాడారు.మహబూబాబాద్ జిల్లాలోని 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసే విధంగా ప్రతి కళాశాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నది దీని గాను అన్ని కళాశాలలో 4 డిజిటల్ టీవీలను ఏర్పాటు చేయడం జరిగింది

అలాగే ప్రతి కళాశాలకు మైనర్ రిపేర్లకు నిధులు మంజూరు చేసి కళాశాల భవనాలను కొత్తవిగా తీర్చిదిద్దడం జరిగింది.జిల్లాలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు గ్రూప్ కు ఒకటి చొప్పున ఎంపిక చేసి మొత్తం 9 మంది విద్యార్థులను సన్మానించడం జరిగింది.ఇంటర్మీడియట్ విద్యకి ప్రత్యేక చొరవ తీసుకొని స్వయంగా కలెక్టర్ గారు విద్యార్థులకు మనీ ప్రైస్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యార్థి సిహెచ్.మదార్ గౌడ్ కలెక్టర్ కి హృదయపూర్వక ధన్యవాదాలుతెలియజేయడం జరిగింది.ఇంటర్మీడియట్ టాపర్స్అయినపి . కీర్తన, సంజన . సి రి, ఎ న్ . కె. అ ఫ్రా త బ న స్సు ం. ఇం ట ర్మీ డి య ట్ టాపర్స్.కౌశిక్,. వర్ష,. ప్రశాంత్. క్రీడా టాపర్స్ . సహస్ర,. యశ్వంత్, నందిని లను మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లలో చదివిన టాపర్స్ లను అభినందించి నగదు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ప్రమాణాలను మరింతగా పెంచడం కోసం ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, ఎంఈఓలు సమిష్టిగా కృషి చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో భాగంగా పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, స్థానిక వార్డ్ కౌన్సిలర్ నీరుటి హేమ , డి ఐ ఈ ఓ మదార్ , ఏసీజీ మందుల శ్రీరాములు , ఏ ఎఫ్ ఓ శంకర్ ,డి సి బి సెక్రటరీ బాలాజీ , డిఎస్ఓ అప్పారావు, కోఆర్డినేటర్లు పీ పూర్ణచందర్, జి విజయ కుమారి, వంగ సురేష్, డిసిబి అసిస్టెంట్ సెక్రటరీ ఎస్ సతీష్ కార్యాలయ సూపరిండెంట్ ఉమామహేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసు ఎస్ బి శ్రీనివాసు, డీఈఓ ఆఫీస్ సిబ్బంది మరియు ఎంఈఓ లు కళాశాలల ప్రిన్సిపల్ లు,హెడ్మాస్టర్లు , ఉపాధ్యాయులు,వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS
సోమవారం, 18 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# ఎయిడ్స్ పట్ల యువతలో మరింత అవగాహన పెరగాలి

- అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ సందర్భంగా అవగాహన ర్యాలీ, సంఘీభావ కార్యక్రమం
- హనుమకొండ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య



హనుమకొండ, మే 17, తరంగాలు : ఎయిడ్స్ పట్ల ప్రజల్లో, ముఖ్యంగా యువతలో మరింత అవగాహన పెంపొందించాలని హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య అన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ సందర్భంగా ఆదివారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హనుమకొండ ఆధ్వర్యంలో హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వరకు కొవ్వొత్తులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంఘీభావ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ అల్లెం అప్పయ్య మాట్లాడుతూ, హెచ్ఐవీ/ఎయిడ్స్‌తో మరణించిన వారిని స్మరించుకుంటూ, ప్రజల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించడం, అలాగే హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తులు మరియు వారి కుటుంబ సభ్యులకు సంఘీభావం, అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని 1983 సంవత్సరం నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమం కేవలం నివాళులర్పణ కోసం మాత్రమే కాదని, వివక్ష అనే చీకటిని తొలగించి మానవత్వం అనే వెలుగును నింపే ఉద్యమమని పేర్కొన్నారు. హెచ్ఐవీ అవగాహన, నియంత్రణ, పునరావాస కార్యక్రమాల్లో ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించి స్క్రీనింగ్ శాతాన్ని పెంచాలని, మొబైల్ టెస్టింగ్ వ్యాన్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. హెచ్ఐవీ నిర్ధారణ అయిన వారు ఏఆర్టీ మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని, వారికి నిరంతర ఫాలోఅప్ సేవలు అందించాలని పేర్కొన్నారు.

అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ టి. మదన్ మోహన్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, టీబీ ఆసుపత్రి, సీహెచ్‌సీ పరకాలలో ఐసీటీసీ కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రతి పీహెచ్‌సీలో హెచ్ఐవీ పరీక్షల సదుపాయం అందుబాటులో ఉందని, మొబైల్ వాహనం ద్వారా టెస్టింగ్, కౌన్సెలింగ్ సేవలు కూడా అందిస్తున్నామని చెప్పారు. టీబీ ఆసుపత్రిలో సంపూర్ణ సురక్ష కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమాలు, పరీక్షలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రభుదాస్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ శ్రీమతి స్వప్న మాధురి, డాక్టర్ గీత, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, శ్రీనివాస్, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్ఐ సుధాకర్, ప్రసన్న కుమార్, సందెల శ్రీనివాస్, కమలాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జనగణన హౌస్ లిస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- నక్కలగుట్ట,కాశిబుగ్గ సర్కిల్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



**హనుమకొండ ప్రతినిధి , మే 17,తరంగాలు** :జనగణన హౌస్ లిస్టింగ్ ప్రక్రియను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు జీడబ్ల్యూఎంసీ ఇంచార్జ్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి అధికారులకు సూచించారు.ఆదివారం కలెక్టర్ ఖాజీపేట పరిధిలోని నక్కలగుట్ట, వరంగల్‌లోని కాశిబుగ్గ జీడబ్ల్యూఎంసీ సర్కిల్ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి జనగణన వివరాల సేకరణ పురోగతిని పరిశీలించారు.ఈ సందర్భంగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో నమోదవుతున్న వివరాలు, డేటా ఎంట్రీ పురోగతి, సిబ్బంది పనితీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జనగణన ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రక్రియను నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు.ఉప కమిషనర్లు డీసీ బీర్రు శ్రీనివాస్, ప్రసన్నరాణి ఆర్ ఓ లు, ఆర్ ఐలు, టెక్నీకల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# హైహీల్స్ ధరించే మహిళలు తప్పక తెలుసుకోవాల్సిన విషయాలు ఇవి దీర్ఘకాలంలో ఏమవుతుందంటే..



హైహీల్స్ ను ఫ్యాషన్‌లో భాగంగా చాలా మంది మహిళలు రోజువారీ జీవితంలో ఉపయోగిస్తుంటారు. ఉద్యోగాలు, పార్టీలతోపాటు ప్రత్యేక సందర్భాల్లో ఇవి ఆకర్షణీయంగా కనిపించేందుకు సహాయపడతాయని భావిస్తారు. అయితే ఎక్కువసేపు, తరచుగా హైహీల్స్ ధరించడం వల్ల శరీర భంగిమ, కాళ్ల సమతుల్యత, ఎముకల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరం సహజంగా తల, వెన్నెముక, నడుము, పాదాలు సమతుల్యంగా పనిచేసేలా నిర్మాణమైంది. కానీ హైహీల్స్ ధరించినప్పుడు పాదం వెనుక భాగం ఎత్తుగా ఉండటం వల్ల శరీర బరువు ముందుభాగానికి మళ్లుతుంది. దీంతో శరీరం సమతుల్యత కోసం వెన్నెముక, మోకాళ్లు, నడుము తమ స్థానాలను మార్చుకోవాల్సి వస్తుంది. ఈ మార్పులు ఎక్కువకాలం కొనసాగితే నడుము భాగంపై ఒత్తిడి పెరిగి నొప్పి, గట్టిపడిన భావన రావచ్చని నిపుణులు చెబుతున్నారు. మెడ, భుజాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. హైహీల్స్ తరచుగా ఉపయోగించే వారిలో కాళ్ల అలసట, కాలి కండరాల బిగుతు వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు.

### శరీర సమతుల్యతపై ప్రభావం..

అంతేకాకుండా హైహీల్స్ వల్ల శరీర సమతుల్యత కూడా దెబ్బతినే అవకాశం ఉంటుంది. పాదం నేలను తాకే భాగం తగ్గిపోవడం వల్ల నిలబడటం, నడవడం కష్టమవుతుంది. ముఖ్యంగా మెట్లు, అసమాన ఉపరితలాలపై జారి పడే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆర్థోపెడిక్ పరిశీలనల ప్రకారం హైహీల్స్ ఎక్కువగా వాడేవారిలో కాలి మడమ మెలికలు, పాదం ముందుభాగంపై అధిక ఒత్తిడి, కాలి కండరాల బలహీనత వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని చెబుతున్నారు. దీర్ఘకాలంగా వాడటం వల్ల పాదాల ఆకృతిలో కూడా మార్పులు రావచ్చని పేర్కొంటున్నారు. హైహీల్స్ ధరించినప్పుడు కాలి వెనుక భాగంలోని కండరాలు చిన్న స్థితిలోనే ఎక్కువసేపు ఉండాల్సి వస్తుంది. దీని వల్ల అవి గట్టిపడి, ఫ్లాట్ ఫుట్‌వేర్ ధరించినప్పుడు అసౌకర్యం కలిగించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా అకిలీస్ టెండన్ గట్టిపడటం వల్ల నడక తీరు కూడా ప్రభావితమవవచ్చని హెచ్చరిస్తున్నారు. పాదాలపై శరీర బరువు ముందుభాగానికి ఎక్కువగా పడటం వల్ల బనియన్స్, హామర్ టోస్ వంటి సమస్యలు క్రమంగా అభివృద్ధి చెందుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇవి ఒక్కసారిగా కాకుండా సంవత్సరాల పాటు ఒత్తిడి వల్ల ఏర్పడే అవకాశం ఉందని చెబుతున్నారు.

### తరచూ శ్రేయస్కరం కాదు..

అయితే అప్పుడప్పుడు హైహీల్స్ ధరించడం వల్ల పెద్దగా హాని ఉండకపోవచ్చు. కానీ రోజూ గంటల తరబడి ఉపయోగించడం వల్ల సమస్యలు పెరిగే ప్రమాదం ఉంటుంది. హైహీల్స్ ప్రభావాన్ని తగ్గించేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. తక్కువ ఎత్తు ఉన్న హీల్స్ ఎంపిక చేసుకోవడం, రోజంతా ఒకే ఫుట్‌వేర్ వాడకుండా మధ్యలో మారుస్తూ ఉండటం, కాళ్లకు సరైన సపోర్ట్ ఇచ్చే పాదరక్షలు ఉపయోగించడం మంచిది. కాలి కండరాలు, పాదాలకు స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయడం ద్వారా వంపుదనం, బలం పెరుగుతుంది. అలాగే ఎక్కువసేపు నిలబడాల్సిన ఉద్యోగాల్లో సౌకర్యవంతమైన ఫుట్‌వేర్‌కు ప్రాధాన్యం ఇవ్వడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. శరీర భంగిమ, నడక, పాదాల ఆరోగ్యం వంటి అంశాలపై చిన్న చిన్న అలవాట్లు కూడా దీర్ఘకాల ప్రభావం చూపుతాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# వేసవిలో రోజూ కొబ్బరి నీళ్లను తాగడం వల్ల ఎన్నో లాభాలు.. ఒక నెల రోజుల పాటు ట్రై చేయండి



కొబ్బరి నీళ్లు వేసవిలో శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే సహజ పానీయంగా చాలా మంది తాగుతుంటారు. రుచితోపాటు ఆరోగ్య ప్రయోజనాల కారణంగా కూడా ఇవి ప్రజాదరణ పొందాయి. అయితే రోజూ ఒక నెలపాటు కొబ్బరి నీళ్లు తాగితే శరీరంలో కొన్ని నెమ్మదిగా కనిపించే మార్పులు చోటు చేసుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి ఒక్కసారిగా కనిపించకపోయినా, క్రమంగా శరీరానికి ఉపశమనం, సమతుల్యతను అందిస్తాయని అంటున్నారు. కొబ్బరి నీళ్లలో పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్లు సహజంగా ఉంటాయి. ఇవి శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి. ముఖ్యంగా వేడి వాతావరణంలో రోజూ కొబ్బరి నీళు తాగడం వల్ల శరీరం మరింత హైడ్రేటెడ్‌గా ఉండే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

### గుండె ఆరోగ్యానికి మేలు..

పొటాషియం సమృద్ధిగా ఉండటం వల్ల కండరాల పనితీరు, నరాల సంకేతాలు, గుండె ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుందని చెబుతున్నారు. శరీరంలో పొటాషియం లోపం ఉన్నవారికి ఇది సహజమైన మద్దతు అందిస్తుందని పేర్కొంటున్నారు. కొబ్బరి నీళ్లు తేలికగా జీర్ణమవుతాయి. కొంతమంది రోజూ తాగడం వల్ల కడుపు ఉబ్బరం లేదా భోజనం తరువాత భారంగా అనిపించడం తగ్గినట్టు గమనించవచ్చని నిపుణులు అంటున్నారు. ఇది ఆమ్లత్వం తక్కువగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థపై ఒత్తిడి తగ్గించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. చక్కెర పానీయాలతో పోలిస్తే కొబ్బరి నీళ్లలో సహజ చక్కెర తక్కువగా ఉంటుంది. అందువల్ల శరీరానికి తేలికపాటి శక్తిని అందిస్తూ, ఒక్కసారిగా షుగర్ పెరగకుండా సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల మధ్యాహ్న సమయంలో అలసట తగ్గి శరీరం కొంత ఉత్సాహంగా అనిపించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

### చర్మ సంరక్షణకు..

తగినంత హైడ్రేషన్ వల్ల చర్మంపై కూడా ప్రభావం కనిపిస్తుంది. కొబ్బరి నీళ్లు శరీరానికి ద్రవాలను అందించడం ద్వారా చర్మం మసకబారినట్టు కనిపించడం తగ్గించి కొంత తేమగా కనిపించేందుకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లు పండ్ల రసాలతో పోలిస్తే తక్కువ చక్కెర కలిగి ఉన్నప్పటికీ, పూర్తిగా షుగర్ లేనివి కావని వైద్యులు గుర్తు చేస్తున్నారు. సాధారణ పరిమితిలో రోజుకు ఒకసారి తాగడం ఆరోగ్య వంతులలో రక్తంలో చక్కెర స్థాయిలను పెద్దగా ప్రభావితం చేయకపోవచ్చని చెబుతున్నారు. అయితే మధుమేహం ఉన్నవారు పరిమాణాన్ని నియంత్రించడం మంచిదని సూచిస్తున్నారు. అయితే ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన ఫలితాలు కనిపించకపోవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొందరికి అధికంగా తాగితే పొటాషియం ఎక్కువై కడుపు ఉబ్బరం లేదా అసౌకర్యం కలిగే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. ముఖ్యంగా కిడ్నీ సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. రోజూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల అద్భుత మార్పులు జరగకపోయినా, శరీరం తేలికగా, తాజాగా, సమతుల్యంగా అనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

# నాలుకపై కనిపించే రంగు, మచ్చలను బట్టి ఎలాంటి వ్యాధులు ఉన్నాయో ఇలా చెప్పవచ్చు

మన శరీరంలో ఏదైనా సమస్య ప్రారంభమైతే ముందుగా కొన్ని చిన్న సంకేతాల రూపంలో కనిపిస్తుంది. ఇలా సంకేతాలను చూపించే వాటిలో నాలుక కూడా ఒక ముఖ్యమైన సూచికగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. నాలుక రంగు, పైపొర, ఆకారం, మచ్చలు వంటి మార్పులు శరీర ఆరోగ్య పరిస్థితిపై సంకేతాలు ఇవ్వగలవని వైద్యులు సూచిస్తున్నారు. సాధారణంగా నిర్లక్ష్యం చేసే ఈ మార్పులు కొన్నిసార్లు పోషకాహార లోపాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలకు సూచన కావచ్చని చెబుతున్నారు. ఆరోగ్యకరమైన నాలుక సాధారణంగా లేత గులాబీ రంగులో ఉంటుంది. ఇది సరైన పోషకాహారం, తగినంత నీరు తీసుకోవడం, మంచి నోటి పరిశుభ్రతను సూచిస్తుంది. పలుచని తెల్లటి పొర ఉండటం సహజమని నిపుణులు చెబుతున్నారు.

### ఐరన్, విటమిన్ బి12 లోపం ఉంటే..

నాలుక చాలా పలుచగా లేదా తెల్లగా కనిపిస్తే అది ఐరన్ లోపం, విటమిన్ బి12 కొరత లేదా రక్తహీనతకు సంకేతం కావచ్చు. కొన్నిసార్లు దీర్ఘకాలిక అలసట లేదా శరీరంలో శక్తి లోపాన్ని కూడా ఇది సూచిస్తుందని చెబుతున్నారు. నాలుకపై మందమైన తెల్లని పొర కనిపిస్తే అది నోటి పరిశుభ్రత సరిగా లేకపోవడం, డీహైడ్రేషన్, ధూమపానం వంటి కారణాలతో అయ్యే అవకాశాలు ఉంటాయి. అలాగే ఫంగల్ ఇన్ఫెక్షన్, ఐరన్ లేదా విటమిన్ బి12 లోపం వంటి సమస్యలకు కూడా ఇది సంకేతం కావచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. నాలుకపై పసుపు రంగు పొర కనిపించడం సాధారణంగా మృత కణాలు, బ్యాక్టీరియా లేదా ఆహార అవశేషాలు పేరుకుపోవడం వల్ల జరుగుతుంది. ఇది ఎక్కువగా తాత్కాలికమే అయినప్పటికీ, కొన్నిసార్లు జీర్ణ సమస్యలు లేదా జాండిస్ వంటి సమస్యలకు కూడా సూచనగా భావించాలి.

### నాలుక గాఢ ఎరుపు రంగులో ఉంటే..

అలాగే నాలుక గాఢ ఎరుపు లేదా స్ట్రాబెర్రీ రంగులో కనిపిస్తే అది విటమిన్ బి12 లోపం లేదా వాపుకు సంకేతం అవుతుంది. కొన్ని ఇన్ఫెక్షన్లు, ముఖ్యంగా స్కార్లెట్ ఫీవర్, కవాసాకి వ్యాధి వంటి సమస్యల్లో కూడా ఇలా కనిపించే అవకాశం ఉందని చెబుతున్నారు. కొంతమందిలో నాలుకపై మ్యాప్‌లా కనిపించే ఎర్రని మచ్చలు ఉంటాయి. దీనిని జియోగ్రాఫిక్ టంగ్ అని అంటారు. ఇది సాధారణంగా హానికరం కాదు, అంటువ్యాధి కూడా కాదు. అయితే ఒత్తిడి, విటమిన్ లోపాలు లేదా సోరియాసిస్ వంటి సమస్యలతో ఇది సంబంధం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. నిపుణుల సూచనల ప్రకారం, నాలుకలో అసాధారణ మార్పులు కొన్ని రోజులకు మించి కొనసాగితే వైద్యులను సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు. సరైన నోటి పరిశుభ్రత, సమతుల్య ఆహారం, తగినంత నీరు తీసుకోవడం

# పెళ్లి నిరాకరించిందని వివాహిత కుటుంబంపై యాసిడ్ దాడి

- నిద్రిస్తున్న కుటుంబంపై వ్యక్తి దారుణ చర్య
- మహిళ, భర్త, పిల్లలకు తీవ్ర గాయాలు
- నిందితుడి కోసం పోలీసుల గాలింపు



లక్నో, మే 17 పెళ్లి ప్రతిపాదనను తిరస్కరించిందనే కక్షతో ఓ వ్యక్తి వివాహిత మహిళ కుటుంబంపై యాసిడ్ దాడికి పాల్పడిన ఘటన ఉత్తరప్రదేశ్‌లో తీవ్ర కలకలం రేపింది. నిద్రిస్తున్న సమయంలో ఇంట్లోకి చొరబడి మహిళతో పాటు ఆమె భర్త, పిల్లలపై దాడి చేయడంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఉత్తరప్రదేశ్‌లోని బరేలీ జిల్లా షేర్‌గఢ్ ప్రాంతానికి చెందిన దేవి తన భర్త, ఇద్దరు పిల్లలతో కలిసి నివసిస్తోంది. అదే ప్రాంతానికి చెందిన ఉమేష్ కశ్యప్ ఇప్పటికే వివాహితుడే అయినప్పటికీ, దేవిని పెళ్లి చేసుకోవాలని కొంతకాలంగా ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం. అయితే ఆమె అతని ప్రతిపాదనను స్పష్టంగా తిరస్కరించడంతో ఉమేష్ కక్ష పెంచుకున్నాడని స్థానికులు చెబుతున్నారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున ఉమేష్ దేవి ఇంటి పైకప్పు మార్గంగా లోపలికి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ సమయంలో ఇంటి వరండాలో కుటుంబంతో కలిసి నిద్రిస్తున్న దేవి, ఆమె భర్త, ఇద్దరు పిల్లలపై దోమతెర ద్వారా యాసిడ్ పోసినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దాడి జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు తీవ్ర గాయాలతో అరుపులు చేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం బాధితులకు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. పరారీలో ఉన్న ఉమేష్‌ను త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని అధికారులు తెలిపారు. దాడికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. వ్యక్తిగత కోపాలు, తిరస్కరణలను హింస రూపంలో వ్యక్తపరచడం సమాజానికి ప్రమాదకర సంకేతంగా మారుతోందని సామాజిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇటువంటి సంఘటనలు మహిళల భద్రతపై మళ్లీ ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

# చైన్ స్నాచింగ్ కు పాల్పడిన ఇద్దరు దొంగలు అరెస్ట్

- కేసును ఛేదించిన సిసియాస్ మరియు తిప్పర్తి పోలీసులు
- ఇద్దరు నిందితుల అరెస్ట్ వీరిలో ఒకరు మైనర్
- నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి
- నల్గొండ అర్బీ,

మే 16,తరంగాలు :చైన్ స్నాచింగ్ కు పాల్పడిన ఇద్దరు దొంగలను సిసియాస్ మరియు తిప్పర్తి పోలీసులు అరెస్ట్ చేశారు.ఇద్దరు నిందితులలో ఒకరు మైనర్ ఉన్నట్లు నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి తెలిపారు.నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 11,మే 2026 మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో తిప్పర్తి మండలం ఎర్రగడ్డ గూడెం గ్రామ కేంద్రంలోని మర్రిచెట్టు కింద కూర్చున్న చింతమల్ల సత్యమ్మ 70 అనే వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసును ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు షైన్ మోటార్‌సైకిల్‌పై వచ్చి తెంపుకొని పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి నేతృత్వంలో, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక బృందం, తిప్పర్తి ఎస్సై వి,శంకర్ ఆధ్వర్యంలో మరో బృందం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.పోలీసులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి దర్యాప్తు చేపట్టారు. ఆదివారం ఉదయం నకిరేకల్ నుంచి తిప్పర్తి వెళ్లే రోడ్డుపై సీసీస్ పోలీస్ మరియు తిప్పర్తి పోలీస్ లు సంయుక్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా షైన్ బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వెంటాడి అదుపులోకి తీసుకున్నారు.

వారి వద్ద నుంచి చోరీకి గురైన సుమారు 30 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.

మొదటి వ్యక్తి, బాణాల హరిచంద్ర ప్రసాద్, తండ్రి కోటయ్య, వయస్సు 18 సంవత్సరాలు, వృత్తి ట్రాక్టర్ డ్రైవర్, చీమలగడ్డ గ్రామం, నకిరేకల్ మండలం.

రెండవ వ్యక్తి,మైనర్ బాలుడు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాల్లో నేరస్తుల సంచారం పెరిగే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఆస్తులను రక్షించుకోవాలని డిఎస్పీ సూచించారు. అలాగే గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఇలాంటి నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.కేసును ఛేదించిన జితేందర్ రెడ్డి సీసీఎస్ ఇన్‌స్పెక్టర్,వి శంకర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, తిప్పర్తి, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధన్ గిరి, నాగార్జున ప్రసాద్, పుష్పగిరి,వహీద్ పాషా,శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్స్ నరేష్,శివరాజ్,సాయి దస్తగిరి,రామ్ రెడ్డి లను డిఎస్పీ అభినందించారు.



# చదువు మనిషికి విజ్ఞానాన్ని.. వినయాన్ని నేర్పుతుంది







**కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**

వర్ధన్నపేట ప్రతినిధి, మే 17,తరంగాలు : విద్యతోనే వ్యక్తిత్వ వికాసం సాధ్యమని,నేటి సమాజంలో విద్యకు అపారమైన ప్రాధాన్యం ఉందని చదువు కేవలం ఉద్యోగం సంపాదించడానికి మాత్రమే కాకుండా, మనిషిలో విజ్ఞానం, వినయం, సంస్కారం పెంపొందించడానికి ముఖ్య సాధనమని కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు.ఆదివారం వర్ధన్నపేట మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాల ముగింపు సమావేశం ప్రిన్సిపాల్ పోచయ్య ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై మాట్లాడుతూ చదువు పుస్తక జ్ఞానం మాత్రమే కాదు. సమాజంలో ఎలా మెలగాలో, ఎలాంటి పరిస్థితుల్లోనైనా సొంత కాళ్లపై ఎలా నిలబడాలో నేర్పే ఒక దిక్సూచి అని అన్నారు. కేవలం డిగ్రీలు సంపాదించడం మాత్రమే కాక, తోటి మనుషులతో సామరస్యంగా జీవించడం, సమస్యలను ఎదుర్కోవడం చదువు నేర్పుతుందన్నారు.చదువుకున్న వ్యక్తి సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాడని అన్నారు. విద్య ద్వారా మంచి చెడు తెలుసుకునే సామర్థ్యం పెరుగుతుందని, అదే వ్యక్తిని ఉన్నత స్థాయికి తీసుకెళుతుందని పేర్కొన్నారు.

ప్రస్తుతం యువత పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకొని, విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు . సాంకేతిక విద్యతో పాటు నైతిక విలువలు కూడా అవసరమని, అప్పుడే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఈగ మల్లేశం ను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నీటి తీర్వ సంఘం మాజీ చైర్మన్ అన్నమనేని మోహన్ రావు, వర్ధన్నపేట ప్రభుత్వ వైద్య శాల ఆర్. ఎమ్. ఒ డా.భరత్ కుమార్, కరిమిల్ల సంపత్ రావు, సంపత్ యాదవ్, పెద్దూరి రాజ్ కుమార్, రాజు, చెన్న శ్రీదర్, శ్రీనివాస్, కళాశాల లెక్చరర్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల విజయాలతోనే తెలంగాణ

# భవిష్యత్‌కు బలమైన బాట







**ప్రభుత్వ పాఠశాల,కళాశాల విద్యార్థుల ప్రతిభే రాష్ట్రానికి గర్వకారణమని ప్రశంస**

**నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి**

**పదో తరగతి, ఇంటర్మీడియట్ టాపర్లను సన్మానిస్తూ ప్రశంస పత్రాలు మరియు క్యాష్ ప్రైజ్ లక్ష రూపాయల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు,కూడా చైర్మన్ ఇనుగాల, కలెక్టర్ డా.సత్య శారద**

విద్యార్థుల విజయాలతోనే తెలంగాణ భవిష్యత్‌కు బలమైన బాట అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన “విద్యా విజయోత్సవాలు 2025-26” కార్యక్రమం ఘనంగా జరిగింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థినీలను సన్మానిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డితో కలిసి విద్యార్థులను అభినందించి సత్కరించారు.తొలుత కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు కు అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు శాలువాలు కప్పి అభినందన పత్రాలు, క్యాష్ ప్రైజులు అందజేశారు. అలాగే వరంగల్ కృష్ణకాలనీ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రతిభావంతుడైన విద్యార్థికి లక్ష రూపాయల చెక్కును అందజేసి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోందని తెలిపారు.విద్యార్థుల విజయం వెనుక తల్లిదండ్రుల త్యాగం, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అద్భుత ఫలితాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవడం గర్వకారణమని అన్నారు.విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధికే కాకుండా సమాజ ప్రగతికి కూడా మూలాధారమని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. భవిష్యత్‌లో డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, పరిపాలనా అధికారులు, ప్రజాసేవకులుగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటాలని ఆకాంక్షించారు.అలాగే విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలపై సమాజంలో విశ్వాసం మరింత బలపడుతుందని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, డీఈవో రంగనాయుడు, డిఏఓ విజయలక్ష్మి విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల గుర్తింపు కమిటీ తొలి సమావేశం

- కేశవరావు నేతృత్వంలో కీలక చర్చలు
- ఉద్యమకారుల గుర్తింపుకు నాలుగు కేటగిరీల ప్రతిపాదనలు
- జిల్లాల వారీగా అభిప్రాయ సేకరణకు కమిటీ నిర్ణయం



హైదరాబాద్, మే 17 తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం కేశవరావు నేతృత్వంలో జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారికి గుర్తింపు కల్పించే అంశంపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు అధికారికంగా కమిటీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమావేశంలో సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. అమరవీరుల జ్యోతి వద్ద ఉన్న కార్యాలయాన్ని తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ కార్యాలయంగా ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అలాగే అమరవీరుల గుర్తింపుపై అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి సూచనలు, అభిప్రాయాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ఉద్యమకారుల సంయుక్త కార్యాచరణ కమిటీ, 1969 ఉద్యమకారులు, ఉద్యోగ సంఘాలు, కళాకారుల సంఘాలు, సబ్బండ వర్గాల జేఏసీలు, న్యాయవాదుల సంఘాలు, వివిధ జిల్లాల్లో ఏర్పడిన ఉద్యమ సంస్థల నుంచి కూడా ప్రతిపాదనలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు జిల్లా పర్యటనలు నిర్వహించాలని కమిటీ నిర్ణయించింది. క్షేత్రస్థాయిలో విస్తృతంగా చర్చలు జరిపి అన్ని వర్గాల అభిప్రాయాలు సేకరించనున్నట్లు వెల్లడించింది. ఉద్యమకారులను గుర్తించేందుకు నాలుగు కేటగిరీలుగా విభజించాలని కమిటీ ప్రతిపాదించింది. ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి తొలి ప్రాధాన్యం, గాయపడిన వారికి రెండో ప్రాధాన్యం, జైలుకు వెళ్లినవారు లేదా కేసులు ఎదుర్కొన్నవారికి మూడో కేటగిరి, క్షేత్రస్థాయిలో ఉద్యమం చేసినవారికి నాలుగో కేటగిరి ఇవ్వాలని సూచించింది. ఉద్యమంలో భాగమైన పౌరసమాజ ప్రతినిధులు, 1969, 1972, 1996 ఉద్యమాల్లో పాల్గొన్న వారితో కూడా సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమకారుల ఎంపిక జరుగుతుందని, గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా పారదర్శకంగా వ్యవహరిస్తామని కమిటీ స్పష్టం చేసింది

# తెలంగాణలో ఆలస్యంగా అడుగుపెట్టనున్న రుతుపవనాలు

- జూన్ తొలి వారంలో ప్రవేశించే అవకాశం
- గత ఏడాదితో పోలిస్తే 4--5 రోజుల ఆలస్యం
- ఎండల తీవ్రతతో ప్రజలకు అప్రమత్త సూచనలు



హైదరాబాద్, మే 17 తెలంగాణ రాష్ట్రంలో ఈసారి నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత వాతావరణ కేంద్రం అంచనాల ప్రకారం జూన్ మొదటి వారంలో రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి రుతుపవనాల రాక నాలుగు నుంచి ఐదు రోజులు ఆలస్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కేరళను తాకిన అనంతరం కొన్ని రోజుల్లో తెలంగాణలోకి రుతుపవనాలు ప్రవేశిస్తుంటాయి. ఈసారి మే 26న కేరళను రుతుపవనాలు తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అనంతరం నాలుగు నుంచి ఏడు రోజుల వ్యవధిలో తెలంగాణలోకి అడుగుపెట్టే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవులు, బంగాళాఖాతం, అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాంతాల్లో విస్తరించాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో రుతుపవనాలు మరింత ముందుకు కదిలే అవకాశాలు ఉన్నాయని అధికారులు వివరించారు. ఇదిలా ఉండగా రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత మాత్రం కొనసాగుతోంది. పలు ప్రాంతాల్లో సాధారణ ఉష్ణోగ్రతల కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీల మేర అధికంగా నమోదవుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పుల ప్రభావం ఎక్కువగా కనిపించే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు. శనివారం రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత అదిలాబాద్ జిల్లాలో నమోదైంది. అక్కడ 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వడదెబ్బ ప్రమాదం ఉన్నందున అవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు. మరోవైపు నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. జోగులాంబ గద్వాల్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# ఖచ్చితమైన జనగణనతోనే అభివృద్ధికి బలమైన పునాది..





- "ప్రతి ఇంటి సమాచారం -- దేశ అభివృద్ధికి బాట"..
- 'జనాభా గణనలో భాగస్వామ్యం... అభివృద్ధిలో ముందడుగు"..
- 'ఉజ్వల భవిష్యత్తు కోసం... మనమంతా కలిసి ముందుకు సాగుదాం..."
- జనాభా గణనలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా పాల్గొనాలి...
- సమగ్ర సమాచారం ద్వారానే ప్రజలకు మెరుగైన సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతాయి...
- జనాభా గణన దేశ భవిష్యత్ అభివృద్ధికి బలమైన పునాది -- జిల్లా కలెక్టర్ సత్యశారద, ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట ప్రతినిధి, మే 17,తరంగాలు** : ఖచ్చితమైన జనగణనతోనే అభివృద్ధికి బలమైన పునాది అని,జిల్లా ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలంటే జనాభా గణన (సెన్సెస్) అత్యంత కీలకమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు జనాభా గణన అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం జనగణన అవగాహన లో భాగంగా మార్నింగ్ వాక్ లో భాగంగా నాయకులు కార్యకర్తలు అధికారులతో కలిసి కలెక్టర్ సత్య శారద ఎమ్మెల్యే నాగరాజు మానవహారం నిర్వహించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో
ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ
జనాభా గణన అనేది కేవలం లెక్కలు సేకరించే ప్రక్రియ మాత్రమే కాకుండా దేశ భవిష్యత్ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే మహత్తర కార్యక్రమమని అన్నారు. దేశంలోని ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి గురించి సమగ్ర సమాచారం సేకరించడం ద్వారా ప్రభుత్వాలు ప్రజల అవసరాలను అంచనా వేసి సరైన విధానాలు రూపొందించగలుగుతాయని తెలిపారు.ప్రత్యేకంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, రోడ్లు, తాగునీరు, గృహ నిర్మాణం, ఉపాధి అవకాశాలు, మహిళా మరియు బాలల



సంక్షేమం వంటి రంగాల్లో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సెన్సెస్ ద్వారా లభించే సమాచారం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రజలు జనాభా గణన సిబ్బందికి పూర్తి సహకారం అందించి ఖచ్చితమైన వివరాలు ఇవ్వాలని కోరారు. సరైన సమాచారం అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ప్రజల సహకారంతోనే ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికలు విజయవంతమవుతాయని తెలిపారు.
అభివృద్ధి చెందిన భారత నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని, అందులో జనాభా గణన ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రతి కుటుంబం జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఖచ్చితమైన సమాచారం అందించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.
జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లాలో విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.
అనంతరం జనగణన నిర్వహణలో హౌస్ లిస్టింగ్ ప్రక్రియను ఎమ్మెల్యే నాగరాజు మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు సంయుక్తంగా పరిశీలించారు.ఈ అవగాహన ర్యాలీలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట ఫ్యాక్స్ చైర్మన్ రాజేష్ ఖన్నా,అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవో సుమ, వర్ధన్నపేట తహసిల్దార్ విజయ్ సాగర్, రాయపర్తి తహసిల్దార్ శ్రీనివాస్,పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ జోనా , వైస్ చైర్మన్ నేతావాత్ శిభారాణి- రాజేందర్, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, నునావత్ కమ్లి-కీమా, మలోత్ దేవేందర్, తిరుపెల్లి వాణి- కుమారస్వామి,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా పోశాల వెంకన్న గౌడ్,కాంగ్రెస్ నాయకులు ఈగ దామోదర్,మారుపట్ల సాయి కుమార్,సర్పంచ్లు, మండల, టౌన్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్, మహిళలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మహిళా కమిషన్ సభ్యులకు సీతక్క అభినందనలు



- నూతన బాధ్యతలు చేపట్టిన కమిషన్ బృందం
- మహిళా సంక్షేమంపై చర్చలు
- కమిషన్ సభ్యులతో సమావేశమైన మంత్రి

హైదరాబాద్, మే 17 తెలంగాణ మహిళా కమిషన్ నూతన ఛైర్‌పర్సన్ గద్వాల విజయతో పాటు కమిషన్ సభ్యులు రాష్ట్ర మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమం, కమిషన్ బాధ్యతలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. ఇటీవల తెలంగాణ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన గద్వాల విజయతో పాటు సభ్యులు మంత్రిని కలిసి శుభాకాంక్షలు పొందారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారికి మంత్రి సీతక్క అభినందనలు తెలిపారు. తెలంగాణ మహిళల హక్కుల పరిరక్షణ, భద్రత, సాధికారత కోసం మహిళా కమిషన్ కీలక పాత్ర పోషించాలని మంత్రి సూచించినట్లు తెలిసింది. మహిళల సమస్యల పరిష్కారంలో సమర్థవంతంగా పనిచేయాలని కోరినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సీతక్క ఈ సందర్భంగా పేర్కొన్నట్లు తెలిసింది. మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించినట్లు సమాచారం. తెలంగాణ మహిళా కమిషన్ కూడా మహిళల సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని సమావేశంలో చర్చ జరిగినట్లు తెలిసింది. మహిళల భద్రత, హక్కుల పరిరక్షణలో కమిషన్ మరింత చురుకైన పాత్ర పోషించాలని సూచించినట్లు సమాచారం. ఈ సమావేశం మర్యాదపూర్వకంగా జరిగినప్పటికీ మహిళల సంక్షేమానికి సంబంధించిన అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. నూతన బాధ్యతలు చేపట్టిన కమిషన్ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

THARANGALU DAILY NEWS
సోమవారం, 18 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## విద్యార్థులు చదువుతో పాటు, కలలు,చేతివృత్తుల

# పట్ల అభిరుచి పెంపొందించుకోవాలి





- జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్
- నల్గొండ అర్బన్,

**మే 16, తరంగాలు** :విద్యార్థులు చదువుతో పాటు, కలలు, చేతివృత్తుల పట్ల అభిరుచి పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు . ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్, క్రాఫ్ట్ ,కల్చర్ పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, విద్యకు సంబంధించి అనేక పథకాలను తీసుకు వస్తున్నదని, విద్యార్థులకు యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, డైట్ చార్జీలు, మెనూను పెంచడం జరిగిందని, అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కామన్ మేనూను తీసుకురావచ్చి విద్యార్థుల పౌష్టికాహారాన్ని పెంపొందించేందుకు దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ఇటీవల ప్రభుత్వం కొత్త పథకాలను ప్రకటించిందని, వచ్చే విద్యా సంవత్సరం జూన్ లో ప్రారంభమైన తర్వాత పాఠశాల విద్యార్థులకు అల్పాహారాన్ని అందించనున్నట్లు ప్రకటించిందని చెప్పారు .అంతేకాక ప్రతి నియోజకవర్గంలో ఒకే చోట 2500 మంది విద్యార్థులు చదువుకునే విధంగా 200 కోట్ల రూపాయలు వెచ్చించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, ఈ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు చదువుకోవచ్చని, చదువుతోపాటు, క్రీడలు, ఇతర అన్ని రకాల నైపుణ్యాలు అభివృద్ధి పరుచుకునేందుకు ఈ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లులకు పట్టుదల ఎక్కువగా ఉంటుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులను పాఠశాలలకు తీసుకువెళ్లే ముందు తల్లిదండ్రులతో పాటు, పిల్లలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే పాఠశాల యాజమాన్యాలు స్కూల్ జోన్లను ఏర్పాటు చేసి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రాష్ట్రప్రభుత్వం రోడ్డు భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, చిన్నప్పటి నుండే రోడ్డు భద్రతపై పిల్లలకు అలవాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నల్గొండ జిల్లాలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా జిల్లాకు సంబంధించిన విద్యార్థులు వివిధ రకాల హోదాలలో ఉండటం గమనించాలని ,ఈ గొప్పతనం తల్లులకు దక్కుతుందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి, ఎంఈవోలు, ఉపాధ్యాయులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

## మహీ ముగిస్తాడా?

చెన్నై: ఐపీఎల్‌లో లీగ్ దశ చివరి దశకు చేరుకున్న వేళ చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ధోనీ బరిలోకి దిగుతాడా? అనే విషయంపై సస్పెన్స్ పెరుగుతోంది. ఈ సీజన్ ప్రారంభానికి ముందే తొడ కండరాల గాయానికి గురైన 44 ఏండ్ల ధోనీ చెపాక్ స్టేడియంలో ప్రాక్టీస్‌లో పాల్గొంటున్నా.. ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. సోమవారం చెపాక్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో సొంతగడ్డపై తలపడనున్న చెన్నై గురువారం గుజరాత్ టైటాన్స్‌తో చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది.

ఈ సీజన్‌లో చెన్నై వేదికగా జరిగే చివరి పోరు కాబట్టి.. సన్‌రైజర్స్‌పై ధోనీ సర్‌ప్రైజ్ ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని ప్రముఖ కామెంటేటర్ హర్షా భోగ్లే అభిప్రాయపడ్డాడు. దాంతో పాటు ఐపీఎల్‌లో ధోనీకి ఇదే చివరి మ్యాచ్ అవుతుందన్న సంకేతాలు కూడా కనిపిస్తున్నాయి. మహీ తన చివరి ఐపీఎల్ మ్యాచ్‌ను చెన్నైలోనే ఆడతాడని ఆ ఫ్రాంచైజీ సీఈఓ కాశీ విశ్వనాథ్ గతంలో చెప్పారు. ఈ నేపథ్యంలో రైజర్స్‌తో మ్యాచ్‌లో మహీ బరిలోకి దిగి ఆటకు పూర్తిగా వీడ్కోలు చెబుతాడా? లేక ఎప్పట్లానే ఈ విషయంపై సస్పెన్స్‌ను కొనసాగిస్తాడా? అన్నది చూడాలి.

## యూకే టూర్‌కు ఐదుగురు హైదరాబాద్ క్రికెటర్లు

యువ క్రికెటర్లకు అంతర్జాతీయ స్థాయి అనుభవాన్ని అందించే ందుకు హెచ్‌సీఏ ఐదుగురు ఆటగాళ్లను దిలీప్ వెంగ్‌సర్కార్ క్రికెట్ అకాడమీ యూకే టూర్, మాంచెస్టర్ వేదికగా జరిగే క్రికెట్ ఎక్స్‌పోజర్ ప్రోగ్రామ్‌కు ఎంపిక చేసింది. అండర్–19 క్రికెటర్లు నిపుణ్‌రెడ్డి, ఉజైర్ అహ్మద్, అండర్–19 ప్లేయర్లు ఆదిత్య వర్ధన్, పి. ప్రిన్స్, ఆయుష్ మల్హోత్రా జులై 11–16 మధ్య వెంగ్‌సర్కార్ క్రికెట్ అకాడమీ టీమ్ తరఫున ఇంగ్లండ్‌లోని వివిధ మైదానాల్లో 12 మ్యాచ్‌ల్లో పోటీ పడనున్నారు.

## సినర్ కొత్త చరిత్ర

రోమ్: ప్రపంచ నంబర్ వన్ టెన్నిస్ ఆటగాడు యానిక్ సినర్ సొంతగడ్డపై ఇటాలియన్ ఓపెన్ టైటిల్‌నుకైవసం చేసుకుని సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో ఇటలీ స్టార్ సినర్ 6–4, 6–4తో కాస్పర్ రూడ్ (నార్వే)ను చిత్తు చేశాడు. దాంతో సినర్ ఏటీపీలోని మొత్తం 9 మాస్టర్స్ 1000 టైటిళ్లు గెలిచి కెరీర్ గోల్డెన్ మాస్టర్స్ పూర్తి చేసిన యంగెస్ట్ ప్లేయర్‌గా నిలిచాడు. అంతేకాకుండా 1976లో అడ్రియానో పనటా తర్వాత ఈ టైటిల్‌ను ముద్దాడిన ఇటలీ ఆటగాడిగా రికార్డులకెక్కాడు. టెన్నిస్ చరిత్రలో నోవాక్ జొకోవిచ్ తర్వాత మొత్తం తొమ్మిది ఏటీపీ మాస్టర్స్ 1000 ఈవెంట్లను గెలుచుకున్న రెండో ఆటగాడిగా సినర్ నిలిచాడు. అలాగే, ఏటీపీ మాస్టర్స్ 1000 టోర్నీల్లో తన వరుస విజయాల రికార్డును 34 మ్యాచ్‌లకు పొడిగించాడు.

## సాత్విక్-చిరాగ్ రజతంతో సరి

బ్యాంకాక్: భారత డబుల్స్ స్టార్ షట్లర్లు సాత్విక్ సాయిరాజ్–చిరాగ్ శెట్టి థాయ్‌లాండ్ ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్న మెంట్‌లో రజతంతో సరిపెట్టారు. ఈ సీజన్‌లో ఆడిన తొలి ఫైనల్లో టైటిల్ కోసం అద్భుతంగా పోరాడినా.. నాలుగు మ్యాచ్ పాయింట్లను కాపాడుకొని ఆశలు రేపినా చివరకు రన్నరప్‌తోనే తిరిగొచ్చారు. ఆదివారం జరిగిన పురుషుల డబుల్స్ తుదిపోరులో ప్రపంచ 4వ ర్యాంకర్ సాత్విక్ –– చిరాగ్ ద్వయం 12–21, 23–25 తేడాతో లియో రాలీ కర్నాండో– డేనియల్ మార్టిన్ (ఇండోనేషియా) జోడీ చేతిలో పోరాడి ఓడిపోయింది. తొలి గేమ్‌లో భారత జోడీ ఆరంభం నుంచే లయ తప్పి వరుస తప్పిదాలు చేసింది.కానీ, రెండో గేమ్‌లో మాత్రం మెరుగైన ప్రదర్శన చేసింది. ఇండోనేషియా షట్లర్ మార్టిన్ తన పదునైన స్మాష్‌లతో భారత డిఫెన్స్‌ను పరీక్షించగా.. సాత్విక్ –– చిరాగ్ గట్టి పోటీ ఇస్తూ స్కోరును 5–5తో సమం చేశారు. ఆ తర్వాత చిరాగ్ కొట్టిన అద్భుతమైన నెట్ రిటర్న్‌తో 7–5తో ఆధిక్యం అందుకున్న భారత జోడీ 11–9తో విరామానికి వెళ్లింది. అయితే ఇండోనేసియా ద్వయం 14–14తో స్కోరు సమం చేసింది.ఇరు జంటలూ 19–19తో నిలిచిన దశలో ఆట అత్యంత ఉత్కంఠగా సాగింది. ఇండోనేషియా జోడీ వరుసగా మ్యాచ్ పాయింట్లపై నిలిచినా సాత్విక్–చిరాగ్ అద్భుతమైన డిఫెన్స్‌తో నాలుగు సార్లు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుంటూ స్కోరును 23–23తో సమం చేసింది. అయితే ఐదో మ్యాచ్ పాయింట్ వద్ద మార్టిన్ కొట్టిన పవర్‌ఫుల్ షాట్‌ను రిటర్న్ చేసే క్రమంలో షటిల్‌ను నెట్‌కు కొట్టిన భారత జోడీ మ్యాచ్ కోల్పోయింది.



## బెంగళూరుదే తొలి బెర్తు.. కింగ్స్ ఆశలపై నీళ్లు

- ప్లేఆఫ్స్ చేరుకున్న ఆర్‌సీబీ
- చెలరేగిన వెంకటేశ్, విరాట్
- 23 రన్స్ తేడాతో పంజాబ్‌పై గెలుపు

ధర్మశాల: డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) మరో టైటిల్ దిశగా దూసుకెళ్తోంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో దుమ్మురేపుతూ ఐపీఎల్ 19వ సీజన్‌లో అందరికంటే ముందుగా ప్లేఆఫ్స్ బెర్తు సొంతం చేసుకుంది. వెంకటేశ్ అయ్యర్ (40 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో 73 నాటౌట్)కు తోడు కింగ్ కోహ్లీ (37 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 58) అర్ధ శతకంతో సత్తా చాటడంతో ఆదివారం సాయంత్రం జరిగిన మ్యాచ్‌లో 23 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌ను ఓడించింది. 9 విజయాలు 18 పాయింట్లతో బెంగళూరు అగ్రస్థానంలోకి రాగా.. సీజన్‌ను ఘనంగా ప్రారంభించిన పంజాబ్‌కు ఇది వరుసగా ఆరో ఓటమి కావడం గమనార్హం. దాంతో తమ చివరి మ్యాచ్‌లో గెలిచినా ఆ జట్టుకు ప్లేఆఫ్స్ బెర్తు గ్యారంటీ లేకుండా పోయింది.

హైస్కోరింగ్ పోరులో తొలుత ఆర్‌సీబీ 20 ఓవర్లలో 4 వికెట్లకు 222 పరుగుల భారీ స్కోరు చేసింది. దేవదత్ పడిక్కల్ (25 బంతుల్లో 45), టిమ్ డేవిడ్ (12 బంతుల్లో 28) కూడా రాణించారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్ ఓవర్లన్నీ ఆడి 8 వికెట్లు కోల్పోయి 199 పరుగులకే పరిమితమైంది. శశాంక్ సింగ్ (27 బంతుల్లో 56) ఒంటరి పోరాటం చేసినప్పటికీ జట్టును గెలిపించలేకపోయాడు. ఆర్‌సీబీ రసిఖ్ సలామ్ (3/36), భువనేశ్వర్ (2/38) రాణించారు. వెంకటేశ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

### శశాంక్ ఆశలు రేపినా..

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్‌కు ఆరంభంలోనే చుక్కెదురైంది. ఆర్‌సీబీ పేస్ ఎటాక్ ధాటికి టాపార్డర్ కుదేలైంది. . వెటరన్ పేసర్ భువనేశ్వర్ ఇన్నింగ్స్ మూడో బంతికే ప్రియాంశ్ ఆర్య (0)ను డకౌట్ చేసి పంజాబ్‌ను దెబ్బతీశాడు. మూడో ఓవర్లో పడిక్కల్ పట్టిన క్యాచ్‌తో మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ (2)ను వెనక్కిపంపగా.. రెండు బంతుల తర్వాత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (1) రసిఖ్ సలామ్ ఔట్ స్వింగర్‌ను వెంటాడి కీపర్‌కు క్యాచ్ ఇవ్వడంతో కింగ్స్ 19/3తో ఎదురీత మొదలు పెట్టింది. కూపర్ కనోలి (37), సూర్యాంశ్ షెడ్గే (35) క్రమం తప్పకుండా ఫోర్లు, సిక్సర్లు కొడుతూ ప్రతిఘటించారు. కానీ, ఆర్‌సీబీ క్రమశిక్షణ తో కూడిన బౌలింగ్, పదునైన ఫీల్డింగ్‌తో అడ్డుకుంది.

కూపర్‌ను 8వ ఓవర్లో షెఫర్డ్ పెవిలియన్ చేర్చగా.. స్పిన్నర్ సుయాశ్ వేసిన 11వ ఓవర్లో షెడ్గే.. లాంగాఫ్‌లో కోహ్లీకి క్యాచ్ ఇచ్చాడు. అప్పటికి పంజాబ్ స్కోరు 93/5. ఈ దశలో సుయాశ్ తర్వాతి ఓవర్లో శశాంక్ సింగ్ మూడు సిక్సర్లతో చెలరేగి ఆశలు రేపాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన స్టోయినిస్ (37) వేగంగా ఆడి సహకరించాడు. కానీ, 17వ ఓవర్లో జోష్ హేజిల్‌వుడ్ అతన్ని ఎల్బీ చేసి ఈ భాగస్వామ్యాన్ని విడదీసి ఆర్‌సీబీ గెలుపు ఖాయం చేశాడు. ఆఖరి ఓవర్లో 33 పరుగులు కావాల్సిన దశలో శశాంక్, అజ్మతుల్లా (14) ఔటవడంతో పంజాబ్‌కు ఓటమి తప్పలేదు.

### వెంకటేశ్ ఫటాఫట్

తొలుత టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌సీబీ మూడో ఓవర్లోనే ఓపెనర్ జాకబ్ బెథెల్ (11) వికెట్ కోల్పోయినా.. కోహ్లీ, పడిక్కల్ రెండో వికెట్‌కు 76 పరుగుల భాగస్వామ్యంతో బలమైన పునాది వేశారు. అజ్మతుల్లా బౌలింగ్‌లో ఎక్స్‌ట్రా కవర్ మీదుగా చక్కటి సిక్స్ కొట్టిన విరాట్ తన క్లాస్ షాట్లతో అలరించాడు.

## సంపాదకీయం

# ఎయిడ్స్‌పై పోరాటం

- టీకా పరిశోధనలకు వేగం అవసరం
- ప్రపంచ ఆరోగ్యానికి ఇంకా కొనసాగుతున్న సవాలు
- అవగాహన, పరిశోధన, సహకారమే విజయానికి మార్గం
- మానవత్వంతో కూడిన సమాజమే నిజమైన పరిష్కారం



డెస్క్, మే 17 ప్రపంచ వైద్య రంగం గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నో అద్భుత విజయాలను నమోదు చేసింది. ఒకప్పుడు ప్రాణాంతకంగా భావించిన అనేక వ్యాధులపై సమర్థవంతమైన చికిత్సలు, టీకాలు అందుబాటులోకి వచ్చాయి. అయినప్పటికీ ఇంకా ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తున్న కొన్ని ఆరోగ్య సవాళ్లు మిగిలే ఉన్నాయి. వాటిలో హెచ్ఐవి, ఎయిడ్స్ ఒకటి. ఈ వ్యాధి వైద్యపరంగానే కాదు, సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా కూడా ప్రభావం చూపిన సమస్యగా గుర్తింపు పొందింది. అందుకే ప్రపంచ ఎయిడ్స్ టీకా అవగాహన దినం ప్రాధాన్యం మరింత పెరుగుతోంది. ప్రతి సంవత్సరం మే పద్దెనిమిదిన ప్రపంచ ఎయిడ్స్ టీకా అవగాహన దినం నిర్వహించడం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం హెచ్ఐవి వైరస్‌పై జరుగుతున్న పరిశోధనల అవసరాన్ని ప్రజలకు తెలియజేయడం. ఇది కేవలం ఒక ఆరోగ్య కార్యక్రమం కాదు. ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు, వైద్య నిపుణులు, ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు కలిసి చేస్తున్న పోరాటానికి గుర్తుగా కూడా భావించవచ్చు.

హెచ్ఐవి వైరస్ మానవ శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటుంది. ముఖ్యంగా శరీర రక్షణ వ్యవస్థకు కీలకమైన కణాలపై దాడి చేస్తుంది. దీని వల్ల శరీరం ఇతర వ్యాధులతో పోరాడే శక్తిని క్రమంగా కోల్పోతుంది. చికిత్స లేకుండా దీర్ఘకాలం కొనసాగితే ఎయిడ్స్ దశకు చేరే ప్రమాదం ఉంటుంది. అందుకే దీనిని సాధారణ వ్యాధిలా చూడలేము. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది జీవితాలపై హెచ్ఐవి ప్రభావం చూపింది. వైద్య సదుపాయాలు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపించింది. ఆర్థిక పరిస్థితులు, అవగాహన లోపం, ఆరోగ్య సేవల కొరత వంటి కారణాలు సమస్యను మరింత సంక్లిష్టంగా మార్చాయి. గతంతో పోలిస్తే ఇప్పుడు వైద్య రంగంలో పరిస్థితులు మెరుగుపడ్డాయి. హెచ్ఐవి ఉన్నవారికి అందిస్తున్న మందుల వల్ల జీవితకాలం పెరిగింది. ఆరోగ్యంగా జీవించే అవకాశాలు కూడా మెరుగయ్యాయి. అయినప్పటికీ పూర్తిస్థాయి టీకా లేకపోవడం ఇప్పటికీ పెద్ద సవాలుగానే మిగిలి ఉంది. హెచ్ఐవి వైరస్‌పై టీకా అభివృద్ధి ఎందుకు అంత కష్టమనే ప్రశ్న తరచుగా వినిపిస్తుంది. దీనికి ప్రధాన కారణం వైరస్ స్వభావం. ఇది తరచుగా తన రూపాన్ని మార్చుకుంటూ ఉంటుంది. ఒక రూపంపై పరిశోధన జరుగుతున్న సమయంలో మరో మార్పు కనిపించే పరిస్థితి ఉంటుంది. ఇది శాస్త్రవేత్తలకు క్లిష్టమైన పరిస్థితులను తీసుకొస్తోంది.

ప్రపంచంలోని ప్రముఖ పరిశోధనా సంస్థలు, వైద్య కేంద్రాలు, విశ్వవిద్యాలయాలు ఈ దిశగా నిరంతరం పరిశోధనలు చేస్తున్నాయి. కొత్త సాంకేతిక పద్ధతులు, జీవసాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వైద్య విధానాలను ఉపయోగిస్తూ టీకా అభివృద్ధికి కృషి కొనసాగుతోంది. టీకా అందుబాటులోకి రావడం అనేది కేవలం ఒక ఔషధ విజయంగా మాత్రమే చూడలేము. అది ప్రపంచ ఆరోగ్య చరిత్రలో ఒక మలుపుగా నిలుస్తుంది. కొత్త కేసుల సంఖ్య తగ్గుతుంది. కోట్లాది మంది జీవితాల్లో కొత్త ఆశలు చిగురిస్తాయి. ఆరోగ్య వ్యయాలు తగ్గే అవకాశం ఉంటుంది.ఈ పోరాటంలో మరో ముఖ్యమైన అంశం అవగాహన. ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో హెచ్ఐవి గురించి అనేక అపోహలు ఉన్నాయి. కొందరు స్పర్శ ద్వారా వ్యాధి వ్యాపిస్తుందని అనుకుంటుంటారు. మరికొందరు ఈ వ్యాధి ఉన్న వారిని సమాజానికి దూరంగా ఉంచాల్సిన వారిగా చూస్తుంటారు. ఇవన్నీ వాస్తవాలకు దూరమైన అభిప్రాయాలు. వ్యాధి కంటే దాని చుట్టూ ఏర్పడిన భయం, అపోహలు, వివక్ష బాధితులను ఎక్కువగా మానసికంగా దెబ్బతీస్తాయి. సమాజం చూపే నిర్లక్ష్యం కొన్నిసార్లు వ్యాధి కంటే పెద్ద శిక్షగా మారుతుంది. ఇది మారాల్సిన అవసరం ఉంది.హెచ్ఐవి ఉన్నవారిని సానుభూతితో చూడాలి. వారికి మానసిక ధైర్యం ఇవ్వాలి. సమాజంలో భాగస్వాములుగా గుర్తించాలి. మానవత్వం ఆరోగ్య విధానాల్లో కూడా ప్రతిబింబించాలి. ప్రభుత్వాలు ఆరోగ్య రంగానికి మరింత నిధులు కేటాయించాలి. పరిశోధనలకు ప్రోత్సాహం ఇవ్వాలి. గ్రామీణ ప్రాంతాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పరీక్షలు, సలహా కేంద్రాలు, చికిత్స సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యాసంస్థల్లో ఆరోగ్య అవగాహన అంశాలను బలోపేతం చేయాలి. యువతకు సరైన సమాచారం అందించాలి. సరైన జ్ఞానం ఉంటేనే అపోహలు తగ్గుతాయి. బాధ్యతాయుతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం పెరుగుతుంది. ప్రపంచ ఎయిడ్స్ టీకా అవగాహన దినం మనకు ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తు చేస్తోంది. వ్యాధులపై పోరాటం కేవలం మందులతో గెలవలేం. పరిశోధన, అవగాహన, సామాజిక బాధ్యత, మానవత్వం కలిసి ముందుకు సాగినప్పుడే విజయానికి మార్గం కనిపిస్తుంది. ఎయిడ్స్‌పై పోరాటం ఇంకా ముగియలేదు. కానీ ప్రపంచం కలిసి నడిస్తే విజయం మాత్రం దూరంలో ఉండదు.